విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

టీవీ రిపోర్టర్లు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
A.P VISION TV
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | గురువారం 04-09-2025 | సంపుటి : 11 | సంచిక : 207 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# సొంతంగా ఆదాయ వనరులపై దృష్టి

స్థానిక సంస్థల బలోపేతానికిచర్యలు

ఆదాయాల ఆధారంగా కేటగిరీలుగా విభజన

5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులతో చంద్రబాబు






అమరావతి,సెప్టెంబర్3::స్థానిక సంస్థల బలోపేతానికి కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆర్థిక సాయంతో పాటు– సొంత ఆదాయ వనరులు పెంచుకోవడం ద్వారా వేగంగా అభివృద్ధి సాధించడంపై అధికారులు దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. వెనకబడిన, తలసరి ఆదాయం తక్కువ ఉన్న స్థానిక సంస్థలను కేటగిరీలుగా విభజించాలని ఆదేశించారు. దీంతో వాటికి ప్రత్యేక సాయం అందించే వీలు కలుగుతుందన్నారు. స్థానిక సంస్థల వర్గీకరణ పక్రియను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. ఇందుకు అవసరమైన చట్టసవరణ చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. బుధవారం సచివాలయంలో 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆర్థిక సంఘం సిఫారుసులను సీఎంకు అందజేశారు. స్థానిక సంస్థల బలోపేతానికి ఆర్థిక–ఆర్థికేతర అంశాలపై ఆర్థిక సంఘం సిఫార్సులు చేసింది.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'పంచాయతీల అభివృద్ధికి ఏటా నరేగా సహా వివిధ రూపాల్లో సమకూరుతున్న నిధుల మొత్తాన్ని క్రోడీకరించాలి. పంచాయతీల నిర్వహణకు ఏ మేరకు అవసరాలు ఉన్నాయో గుర్తించాలి. ఈ పక్రియను పూర్తి చేస్తే ఏ విధంగా సాయం అందించాలి...? స్థానిక సంస్థల్ని ఏ విధంగా బలోపేతం చేయాలి...? అనే అంశాలపై విధి విధానాలు రూపొందించడానికి వీలు కలుగుతుంది. ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఎత్తున కేంద్రం నుంచి నిధులు వస్తున్నాయి. అయితే ఆ మేరకు ఆస్తుల కల్పన జరుగుతుందో, లేదో అనే విషయాన్ని నిరంతరం పరిశీలించుకోవాలి. స్థానిక సంస్థలు స్వయం సమృద్ధి సాధించేలా అధికారులు ప్రయత్నించాలి. ఇదే విధంగా పట్టణ స్థానిక సంస్థలనూ ఆర్థికంగా బలోపేతం చేస్తూ, మరిన్ని ఆదాయార్జన మార్గాలను అన్వేషించాలి. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఫైనాన్స్ కమిషన్ నిధులతో పాటు–, రాష్ట్ర ప్రభుత్వం కూడా మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చే నిధులను కొంత మేర పెంచితే వాటిని స్థానిక సంస్థలు సద్వినియోగం చేసుకోవాల్సి ఉంటుంది. అలాగే, వనరులు తక్కువగా ఉండి... సామాజికంగా వెనకబడి ఉన్న స్థానిక సంస్థల్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఇదే సమయంలో స్థానిక సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించేలా అవగాహన కల్పించాలి. నిధులు తీసుకోవడంతో పాటు–, వాటిని సద్వినియోగం చేసుకునేలా స్థానిక ప్రజాప్రతినిధులు వ్యవహరించాలి. ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించేది స్థానిక సంస్థలు. దీనిని దృష్టిలో పెట్టు–కుని స్థానిక సంస్థల్లో పని చేసే ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు విధులు నిర్వర్తించాలి. స్థానిక సంస్థల్లో విధులు నిర్వహించే వారు సమర్థ వంతంగా పని చేస్తే... ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. ఆర్థిక సంవత్సరం చివరికి పంచాయతీల్లో నూ, పట్టణాభివృద్ధి సంస్థల్లోనూ ఆడిటింగ్ పూర్తి చేయాలని అన్నారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో స్థానిక సంస్థలు ఆస్తి పన్నుల వసూళ్లు ఎంత జరిగాయి...? ఇంకెంత బకాయిలు ఉన్నాయో...? లెక్కలు తేల్చాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి సూచించారు. ప్రజలు చెల్లించే పన్నుల వివరాలు ప్రతీది ఆన్‌లైన్ చేయాలని నిర్దేశిరచారు. గ్రామాల్లో పౌల్ట్రీ పరిశ్రమలకు సంబంధించిన వివిధ అంశాలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలని చెప్పారు. గ్రామ ప్రజలకు, పౌల్ట్రీ పరిశ్రమలకు ఇబ్బందిలేని విధానాన్ని తీసుకురావాలన్నారు.ఆర్థికంగా రాష్ట్రం కొన్ని సవాళ్లు ఎదుర్కొంటోందని 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం పేర్కొంది. 2023–24 ఆర్థిక సంవత్సరాన్ని పరిశీలిస్తే రాష్ట్ర సొంత ఆదాయం కన్నా జీతాలు, పెన్షన్లు, వడ్డీ చెల్లింపులకు ఖర్చు పెట్టే మొత్తం 111 శాతంగా ఉందని వెల్లడించింది. అంతేకాకుండా... రాజధాని నిర్మాణం, సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల అమలు వంటి లక్ష్యాలు ఉన్నాయని స్పష్టం చేసింది. 2025–26 నుంచి 2029–30 వరకు పంచాయతీరాజ్ సంస్థల రిసోర్స్ గ్యాప్ రూ.7,033 కోట్లు– ఉంటు–ందని ఆర్థిక సంఘం లెక్క తేల్చింది. అలాగే ఇదే కాలానికి పట్టణ స్థానిక సంస్థల రిసోర్స్ గ్యాప్ రూ.2,016 కోట్లు–గా ఉంది. అలాగే ఆస్తి పన్నుల డిమాండ్–కలెక్షన్ మధ్య భారీ వ్యత్యాసం ఉందని చెప్పింది. జూన్ 2024 వరకు గత ప్రభుత్వం చెల్లించకుండా వదిలేసిన గ్రామ పంచాయతీల విద్యుత్ బిల్లులు రూ.5,851.58 కోట్లు– ఉన్నాయి. గ్రామ పంచాయతీలకు వివిధ రూపాల్లో నిధుల సమీకరణ రూ.2,617 కోట్లు–గా ఉంది. ఇందులో అత్యధికంగా సెంట్రల్ ఫైనాన్స్ కమిషన్ అందిస్తున్న గ్రాంట్స్ రూపంలోనే ఉన్నాయి. ఆ తర్వాత ఆస్తి పన్నులతో ఎక్కువ నిధులు సమకూరుతున్నాయి. పంచాయతీరాజ్ సిబ్బందికి ఏటా జీతాల రూపంలో రూ.393.77 కోట్లు–, మున్సిపల్ సిబ్బందికి రూ.1,672.45 కోట్లు– ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఈ సమావేశంలో రాష్ట్ర 5వ ఆర్థిక సంఘం ఛైర్ పర్సన్ రత్నకుమారి, సభ్యులు ప్రసాదరావు, కృపారావు సహా ఆర్థిక, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో జీఎస్టీ కౌన్సిల్ 56వ సమావేశం..

పన్ను రేట్లు, సంస్కరణలపై చర్చ



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3 : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జీఎస్టీ కౌన్సిల్ 56వ సమావేశం న్యూఢిల్లీలో ప్రారంభమైంది. స్థానిక సుష్మా స్వరాజ్ భవన్లో జరుగుతున్న ఈ సమావేశంలో అన్ని రాష్ట్రాల నుండి ఆర్థిక మంత్రులు, కేంద్ర ప్రతినిధులు పాల్గొంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 'నెక్స్ట్–జెన్' జీఎస్టీ సంస్కరణలు, తప్పనిసరి ఉత్పత్తులపై పన్ను భారాన్ని తగ్గించడానికి రెండు పన్ను రేట్లు (5% ఇంకా 18%) కలిగిన నూతన విధానాన్ని పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం 12%, 28% పన్ను స్లాబ్‌లలో ఉన్న ఉత్పత్తులను తక్కువ రేట్లకు మార్చడం, కొన్ని ఎంపిక చేసిన ఉత్పత్తులపై 40% ప్రత్యేక పన్ను విధించడం ఈ ప్రతిపాదనలో భాగంగా ఉన్నాయి.కాగా, జీఎస్టీ కౌన్సిల్ అనేది భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపే ముఖ్యమైన నిర్ణయాలను తీసుకునే ఒక రాష్ట్ర–కేంద్ర సంయుక్త వేదికగా వ్యవహరిస్తుంది. ఈ సంస్కరణలు, సాధారణ వినియోగ ఉత్పత్తులపై పన్ను భారాన్ని తగ్గించి, వినియోగదారులకు ఉపశమనం కల్పించేలా చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సమావేశం సందర్భంగా, కౌన్సిల్ సభ్యులు ప్రస్తుత పన్ను విధానంలోని అసమతుల్యతలను పరిశీలించి, భవిష్యత్తులో జీఎస్టీ వ్యవస్థను మరింత సరళీకరించడానికి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఈ సమావేశం భారత ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం చూపుతుందని వాణిజ్య వర్గాలు భావిస్తున్నాయి.

# సీట్ల పంపకాలపై అమిత్‌షా కీలక సమావేశం



బిహార్‌లో ఎన్డీయే భాగస్వాములుగా ఃఏఖ, నితీష్ కుమార్ సారథ్యంలోని జనతాదళ్ యునైటెడ్ (ఏఆ–జ), చిరాగ్ పాశ్వాన్ సారథ్యంలోని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్), జితిన్ రామ్ మాంఝీ హిందుస్తాని అవామీ మోర్చా (సెక్యులర్), ఉపేంద్ర కుష్వాహకు చెందిన రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్డీ) ఉన్నాయి.

సంక్లిష్టమే..2020 బిహార్ ఎన్నికల్లో జేడీయూపై చిరాగ్ పాశ్వన్ ఎల్జేడీ తమ అభ్యర్థులను నిలబెట్టింది. అయితే ఈసారి చిరాగ్ పార్టీ అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ ఎన్డీయేకు భాగస్వామిగా ఉంది. ఇందువల్ల గత ఎన్నికల్లో తరహా నిర్ణయం తీసుకోలేదు. ఈ ఎన్నికల్లో 40 సీట్లను ఎల్జేపీ కోరుకుంటున్నప్పటికీ అది సాధ్యం కాకపోవచ్చని అంటున్నారు. కేంద్ర మంత్రిగా ఉన్న మాంఝీ తమ హెచ్ఏఎం (సెక్యూలర్) పార్టీ 35–40 సీట్లలో పోటీ చేస్తుందని గత ఏప్రిల్‌లో బహిరంగంగా ప్రకటించారు. 243 మంది సభ్యుల అసెంబ్లీలో తమ సభ్యులు కనీసం 20 మంది ఉండేలా చూసుకుంటామన్నారు. ఇక, 2020 ఎన్నికల్లో జేడీయూకు 15.39 శాతం ఓట్ షేర్ పడిపోయింది. అయినప్పటికీ 100 సీట్లలో పోటీ చేయాలని జేడీయూ పట్టుదలగా ఉంది. ఆర్ఎల్ఎం సైతం మరిన్ని సీట్లు ఆశిస్తోంది. ఇది ఎన్డీయే సీట్ల షేరింగ్ ప్రక్రియను మరింత సంక్లిష్టం చేసే అవకాశాలున్నాయి.

2020 ఎన్నికల్లో సీట్ల షేరింగ్ ఫార్ములా ఇదే..2020 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 110 సీట్లలో పోటీ చేసి 74 సీట్లు గెలుచుకుంది. జేడీయూ 115 సీట్లలో నిలబడి 43 చోట్ల గెలిచింది. ఎల్జేపీ 135 అసెంబ్లీ స్థానాలకు పోటీ చేసింది. ప్రధానంగా జేడీయూపై అభ్యర్థులను నిలబెట్టింది. అయితే కేవలం ఒకే ఒక్క సీటుని ఎల్జేపీ గెలుచుకుంది. కనీసం 30 చోట్ల జేడీయూ గెలుపు అవకాశాలను ఎల్జేపీ గండికొట్టిందని రాజకీయ నిపుణులు చెబుతున్నారు. హెచ్ఏఎం (సెక్యూలర్) 7 సీట్లలో పోటీచేసి 4 గెలుచుకుంది. ఎన్డీయే భాగస్వామిగా ఉన్న వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ) 11 స్థానాల్లో పోటీ చేసి 4 నియోజకవర్గాల్లో గెలిచింది.

# రాజధానిలో ఉద్యోగుల నివాసాలు

పరిశీలించిన మంత్రి నారాయణ

అమరావతి,సెప్టెంబర్3: రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం నేలపాడులో నిర్మాణంలో ఉన్న నాలుగవ తరగతి, గెజిటెడ్ అధికారుల గృహసముదాయాల నిర్మాణ పురోగతిని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి నారాయణ బుధవారం పరిశీలించారు. ఇనుప నిచ్చెన మీదుగా బిల్డింగ్ పైకి చేరుకొని స్లాబ్ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. నిర్మాణ సంస్థల ప్రతినిధులు, ఇంజినీర్లతో పనుల పురోగతి గురించి మాట్లాడారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. అమరావతి నిర్మాణంలో 13 వేల మంది కార్మికులు ప్రస్తుతం పని చేస్తున్నారని, మరికొంత మంది వచ్చే అవకాశం ఉందని అన్నారు. అధికారుల కోసం ఇళ్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని, 720 ప్లాట్లు– సిద్ధమవుతున్నాయని చెప్పారు. కొన్ని ప్లాట్లకు స్లాబ్ పనులు పూర్తయ్యాయని,మరికొన్ని నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. నవంబర్ చివరకు నిర్మాణాలు పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. అన్ని నిర్మాణాలు పూర్తయిన తర్వాతే అధికారులకు భవనాలు అందచేస్తామన్నారు. రాజధానిపై కొందరు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, అమరావతి గ్రాఫిక్స్ అంటే ప్రజలు క్షమించరని అన్నారు. అమరావతి చాలా సేఫ్ సిటీ–.. అనుమానం లేదన్నారు. అబద్ధాలు చెప్పేవారు రాజధానికి వచ్చి నిర్మాణాల పురోగతిని చూడాలన్నారు. ఎవరెన్ని చెప్పినా చెప్పిన మాట ప్రకారం మూడేళ్ళలో రాజధానిని నిర్మిస్తామన్నారు.



# చేనేత ఉత్పత్తులకు మార్కెంటింగ్ సాకర్యం

జాతీయ స్థాయిలోనూ చేనేత బజార్లు ఏర్పాటు

ఆప్కో ద్వారా అమ్మకాలు పెంచేలా చర్యలు

అమరావతి,సెప్టెంబర్3:సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాకతో చేనేతకు మహర్దశ ప్రారంభమైంది. నేతన్నల అభివృద్ధికి ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెంటింగ్ ప్రభుత్వం సదుపాయం కల్పిస్తోంది. రాష్ట్రంలోనూ, జాతీయ స్థాయిలోనూ చేనేత బజార్లు ఏర్పాటు– చేయిస్తోంది. అదే సమయంలో ఆప్కో ద్వారా అమ్మకాలు పెంచేలా చర్యలు చేపట్టింది. వినియోగదారులకు చేనేత దుస్తులను మరింత చేరువ చేయడానికి ఆప్కో ద్వారా డోర్ డెలివరీ సదుపాయం కల్పించింది. అమెజాన్, ఫ్లిప్ కార్ట్ వంటి ఈ కామర్స్ సంస్థల ద్వారా అమ్మకాలు ప్రారంభించింది. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 40 ఆప్కో షోరూమ్ లను సిద్ధం చేసింది ప్రపంచ ప్రఖ్యాతగాంచిన పోచంపల్లి, ధర్మవరం, మంగళగిరి పట్టు– చీరలతో పాటు– రెడీమేడ్ దుస్తులను కూడా ఆప్కో షో రూమ్ లతో పాటు– ఆన్ లైన్ లోనూ ప్రభుత్వం అమ్మకానికి పెట్టింది. యువత, మహిళ, చిన్న పిల్లలు... ఇలా వర్గాల వారిని ఆకట్టు–కునేలా చేనేత రెడీమేడ్ దుస్తులను ఆన్ లైన్, ఆఫ్ లైన్ లో అందుబాటులో ఉంచింది. ప్రస్తుత పోటీ– ప్రపంచంలో ఈ కామర్స్ దే హవా. ఇంటి దగ్గర నుంచే ఇంటికి, తమకు అసవరమైన వస్తువులు, సరకులను ఈ కామర్స్ ద్వారా వినియోగదారులు కొనుగోలు చేసుకుంటు–న్నారు.

# కెసిఆర్ పాలమూరుకు సముచిత న్యాయం చేయలేదు: రేవంత్

మూసపేట: పాలమూరు జిల్లా ఒకనాడు వలసలకు మారుపేరు అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా మూసపేటలో సిఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ..



పాలమూరు బిడ్డల భాగస్వామ్యం లేకుండా ఏ ప్రాజెక్టు నిర్మాణం జరగలేదని పేర్కొన్నారు. "చదువు, నీళ్లు జిల్లా ప్రజలకు అందుబాటులో లేక వలసలు పోయారు. కృష్ణా జలాలు పక్క నుంచి వెళ్తున్నా తాగు, సాగు నీటి సమస్యలు ఉన్నాయి. సమస్య పరిష్కారానికి ప్రభుత్వ పెద్దలు ప్రయత్నాలు చేయలేదు. తెలంగాణ ఉద్యమంలో పాలమూరు జిల్లా అండగా నిలిచింది. కెసిఆర్ మహబూబ్‌నగర్ ఎంపిగా గెలిపించారు." అని సిఎం అన్నారు.కెసిఆర్‌ను ఎంపిగా గెలిపించినా తమ ప్రాంతానికి సముచిత న్యాయం జరగలేదని సిఎం రేవంత్ మండిపడ్డారు. "గత ప్రభుత్వ హయాంలో పలు ప్రాజెక్టులు సంపూర్ణంగా పూర్తి కాలేదు. పేరుకే పాలమూరు వర్సిటీ అయినా.. పిజి కాలేజీగానే మిగిలింది. చదువు, ఉపాధి, నీటిపారుదలలో జిల్లాను అభివృద్ధి చేసుకోవాలి. ప్రణాళికలు రచించుకోకపోతే జిల్లాకు శాశ్వతంగా అన్యాయం జరుగుతుంది. జిల్లాకు ట్రిపుల్ ఐటీని మంజూరు చేసుకున్నాం. 14 అసెంబ్లీ స్థానాల్లో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఇవ్వడానికి జిల్లా వేదిక కాబోతోంది" అని సిఎం స్పష్టం చేశారు.

# సంపాదకీయం

గురువారం 04-09-2025

## సైలెంట్‌గా అగ్రరాజ్యానికి షాక్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన 50% సుంకాలు ఎగుమతి రంగాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ సుంకాలు భారత వస్త్రాలు, రసాయనాలు, ఆభరణాలు, ఆక్వా రంగాలపై గణనీయమైన ఒత్తిడిని తెచ్చాయి. అయినప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సుంకాలపై బహిరంగంగా స్పందించకుండా, నిశ్శబ్దంగా వ్యూహాత్మక చర్చలకు పరిమితమయ్యారు. మోదీ కాళ్లబేరానికి వస్తాడని భావించిన ట్రంప్‌కు భంగపాటే ఎదురైంది. ఇది భారత దీర్ఘకాలిక వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని గుర్తు చేసింది. భారత్ అమెరికా ఒత్తిడికి లొంగకుండా ఇతర దేశాలతో సంబంధాలను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తోంది. దీంతో సైలెంట్‌గా అగ్రరాజ్యానికి షాక్ ఇవ్వబోతోంది.అగ్రరాజ్యానికి కోపం వస్తే చాలు ఒకప్పుడు ఇండియా ఇబ్బంది పడేది. అగ్రరాజ్యం ఇబ్బంది పడకుండా నడుచుకునేది. తన ఇబ్బంది పడినప్పటికీ అగ్రరాజ్యానికి ఏమీ కాకుండా చూసుకునేది. శ్వేత దేశం నుంచి అధ్యక్షుడు లేదా ఆ స్థాయి వ్యక్తులు వస్తే ఇండియాలో ఒక రకమైన వాతావరణం నెలకొనేది. అధ్యక్షుడి సేవలో తరించేందుకు మన దేశ వ్యవస్థలు పోటీపడేవి. రాష్ట్రపతి, ప్రధానమంత్రి.. ఇతర మంత్రులు వంగి వంగి సలాం చేసేవారు. అయితే ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. అగ్రరాజ్యం అంటే సులభంగా తీసుకునే స్థాయికి భారత్ వచ్చేసింది.ట్రంప్ రెండోసారి అధ్యక్షుడు అయిన తర్వాత అగ్రరాజ్యం విధివిధానాలలో పూర్తిగా మార్పులు వచ్చాయి. ముఖ్యంగా వాణిజ్యం విషయంలో ట్రంప్ అడ్డగోలుగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. భారత్ అంటే చాలు మండిపడుతున్నారు. టారిఫ్ ల శాతాన్ని పెంచుకుంటూ పోతున్నారు. మొదట్లో అమెరికా తీసుకుంటున్న నిర్ణయం వల్ల మనదేశంలో ఇబ్బందికరమైన వాతావరణం తలెత్తింది. అగ్రరాజ్యం విధిస్తున్న షరతులను భారత్ ఎలా తట్టుకుంటుంది అనే అనుమానం అందరిలోనూ మొదలైంది. అయినప్పటికీ భారత్ 7.8% వృద్ధిరేటును నమోదు చేయడం విశేషం. ఇదే విషయాన్ని సగర్వంగా భారత ప్రధాని ప్రపంచ వేదికల ముందు చెప్పడం గమనార్హం.. సెమికాన్ ఇండియా 2025 సదస్సులో భారత ప్రధాని చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాశంగా మారిపోయాయి. గ్లోబల్ పరంగా చూసుకుంటే ఒక రకమైన వాతావరణం ఉంది. కొనుగోలు శక్తి తగ్గిపోయింది. ఉత్పత్తి కూడా పడిపోయింది. నిరుద్యోగం తారస్థాయికి చేరుకుంది. ఇలాంటి స్థితిలో భారత్ సూపర్ వృద్ధిరేటును నమోదు చేయడం గొప్ప విషయమని భారత ప్రధాని పేర్కొన్నారు. కొంతమంది విచ్ఛిన్నకారులు ఆర్థికంగా ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నించినప్పటికీ భారత్ స్థిరంగా నిలబడిందని ప్రధానమంత్రి కొనియాడారు.మేక్ ఇన్ ఇండియాలో భాగంగా మైక్రో ప్రాసెసర్ చిప్ లను తయారుచేసి భారతదేశం ప్రపంచ దేశాలకు షాక్ ఇచ్చింది. భారతదేశం విక్రం 32 బిట్ ప్రాసెసర్, 4 చిప్స్ తయారు చేసింది. ఇది తొలి మైక్రో ప్రాసెసర్ చిప్.. దీనిని ఇస్రో సెమి కండక్టర్ ల్యాబ్ డెవలప్ చేసింది.. వాహక నౌకల్లో.. కఠినమైన పరిస్థితుల్లో పనిచేసే విధంగా దీనిని రూపొందించారు. సెమి కండక్టర్ ఎకో సిస్టం ను ఇది పెంపొందిస్తుంది.. అయితే దీనిని కేవలం 3.5 సంవత్సరాల వ్యవధిలోనే భారత్ రూపొందించడం పట్ల ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. ఇక మన దేశంలో ఐదు సెమి కండక్టర్ల నిర్మాణం అత్యంత వేగంగా జరుగుతోంది. దీనివల్ల టెక్నాలజీ మీద భారత్ మరింత గ్రిప్ సాధించనుంది. అగ్రరాజ్యం షరతులు విధించినప్పటికీ.. భారత్ ఏ మాత్రం భయపడలేదు. అంతే కాదు తన ఉత్పత్తులను ఇతర దేశాలకు ఎగుమతి చేసుకునే మార్గాలను సుగమం చేసుకుంది. అందువల్లే మోదీలో ఈ స్థాయిలో కాన్ఫిడెన్స్ పెరిగింది. అది భారతదేశాన్ని మరింత ఆర్థికంగా శక్తివంతంగా మార్చేందుకు సహకరిస్తోంది.శాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సమావేశంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొనడం, భారత్?చైనా సంబంధాల్లో కొత్త అధ్యాయాన్ని సూచిస్తుంది. 2020లో గల్వాన్ లోయలో జరిగిన ఘర్షణ తర్వాత దెబ్బతిన్న భారత్?చైనా సంబంధాలు, ఇటీవలి కాలంలో స్థిరీకరణ దిశగా సాగుతున్నాయి. ఈ సమావేశంలో మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌లు పరస్పర విశ్వాసం, ఆర్థిక సహకారం ఆధారంగా సంబంధాలను బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా, రెండు దేశాలు సరిహద్దు వివాదాలపై చర్చలను కొనసాగించడం, విమానాలు పునరుద్ధరించడం, వీసా నిబంధనలను సడలించడం వంటి చర్యలను చేపట్టాయి. ఈ చర్యలు ట్రంప్ సుంకాలకు ప్రతిస్పందనగా భారత వ్యూహాత్మక ఆలోచనను ప్రతిబింబిస్తాయి, ఇది అమెరికాపై ఆధారపడకుండా ఆసియా, ఆగ్నేయాసియా దేశాలతో వాణిజ్య సంబంధాలను విస్తరించే దిశగా సాగుతోంది.2020 గల్వాన్ లోయ ఘర్షణలో భారత సైనికులు ప్రదర్శించిన పోరాట పటిమ చైనాకు భారత సైనిక సామర్థ్యాన్ని స్పష్టం చేసింది. గడ్డకట్టే చలిలోనూ భారత సైనికులు చూపిన ధైర్యం, చైనాతో సమాన స్థాయిలో చర్చలు జరిపేందుకు భారత్‌కు ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. మధ్య సరిహద్దు వివాదాలపై చర్చలు కొనసాగుతున్నాయి, ఇవి శాంతి, స్థిరత్వాన్ని కాపాడే దిశగా ముందుకు సాగుతున్నాయి. ఈ సందర్భంలో, తట్టుకు ంటోంది.భారత్ తలొగ్గకపోవడంతో ట్రంప్ ఇప్పుడు మరో ఎత్తుగడ వేశారు. భారత్?ఇజ్రాయెల్ మధ్య ఆయుధ సాంకేతికత బదిలీని నియంత్రించాలని భావిస్తున్నప్పటికీ, భారత్ ఇప్పటికే ఇజ్రాయెల్ డ్రోన్‌లను ఆపరేషన్ సిందూర్ వంటి కార్యక్రమాల్లో విజయవంతంగా ఉపయోగించింది. ప్రోత్సహిస్తున్నప్పటికీ, యురోపియన్ యూనియన్ దీనికి సుముఖంగా లేదు. 2002 గుజరాత్ అల్లర్ల తర్వాత అమెరికా, యురోపియన్ యూనియన్ ఆంక్షలు విధించినప్పటికీ, 2007లో యురోపియన్ యూనియన్ ప్రతినిధులు గుజరాత్‌లో పర్యటించి, అమెరికా ఒత్తిడి లేకుండా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నారు.

# గులాబీ ఓటమే లక్ష్యమా...

హైదరాబాద్, సెప్టెంబర్ 4,తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు కల్వకుంట్ల కవిత ఎపిసోడ్.. ఉత్కంఠ రేపుతోంది. కవిత పార్టీ గీత దాటిందని పేర్కొన్న బీఆర్ఎస్.. ఆమెను సస్పెండ్ చేస్తున్నట్లు సంచలన ప్రకటన విడుదల చేసింది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు కవిత ఏం చేస్తారనేది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ సస్పెండ్ చేయడంతో.. ఆమె తర్వాతి అడుగులు ఎటు వైపు అనే చర్చ జోరందుకుంది. సొంత పార్టీపై, నేతలపై విమర్శలు గుప్పించిన కవిత.. ఏం సాధించారు.. ఏం సాధించాలని అనుకుంటున్నారు?బీఆర్ఎస్ పార్టీలో గత కొంతకాలంగా ధిక్కార స్వరం వినిపిస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై ఎట్టకేలకు వేటుపడింది. పార్టీ వ్యతిరేక వ్యాఖ్యలు, విధానాలు ఎవరు అవలంభించినా.. వారిపై కఠిన చర్యలు తప్పవని గతంలో ఓ సందర్భంలో గులాబీ బాస్ కేసీఆర్ మీడియా ముందే స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. అయితే గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్ నేతలపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న కవితపై.. ఇన్ని రోజులుగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో.. ఆమె కేసీఆర్ కుమార్తె కావడం వల్లే.. వదిలేస్తున్నారనే వాదనలు వినిపించాయి. ఇప్పుడు ఏకంగా హరీష్ రావు, సంతోష్ రావు లాంటి సీనియర్ నేతలు, కేసీఆర్ కుటుంబ సభ్యులపైనా కవిత సంచలన ఆరోపణలు చేయడం సర్వత్రా ఉత్కంఠకు తెరలేపింది. అయితే ఇప్పటికి కూడా కవిత తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కోసమే తన పోరాటం అంటూ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.బీఆర్ఎస్ నుంచి తనను సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్న వేళ.. కల్వకుంట్ల కవిత తదుపరి నిర్ణయంపై ఆసక్తి నెలకొంది. ఆమె పార్టీ సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే గత కొంతకాలంగా గులాబీ పార్టీపై విరుచుకుపడుతూ.. సొంతంగా జాగృతి నేతలతో ఆందోళనలు, నిరసనలు, ప్రకటనలు చేస్తున్న కవిత.. పార్టీలో తాను ఇమడలేకపోతున్నానంటూ పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు. ఈ క్రమంలోనే విమర్శలను తీవ్రతరం చేసి.. తాను పార్టీని విడిచిపెట్టడం కాకుండా.. పార్టీయే తనపై వేటు వేసేలా చేసుకున్నారనే చర్చ జరుగుతోంది. ఏది ఏమైనా పార్టీ నుంచి బయటికి వెళ్లాలన్న తన ప్రయత్నంలో ఆమె సక్సెస్ అయిందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.పార్టీ సస్పెండ్ చేసిన నేపథ్యంలో ఇప్పుడు కవిత నిర్ణయం ఏంటి అనేది యావత్ తెలంగాణ సమాజం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. ఆమె కొత్తగా పార్టీ పెడతారా లేక ఇతర పార్టీల్లోకి వెళ్తారా అనే చర్చ జరుగుతోంది. తెలంగాణలో బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా ఉన్న కాంగ్రెస్, బీజేపీలపై కవిత గత కొన్నేళ్లుగా తీవ్ర విమర్శలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆమె వేరే పార్టీల్లోకి వెళ్లే ప్రసక్తి లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఇప్పటికే తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలుగా ఉన్న కల్వకుంట్ల కవిత .. సొంతంగా పార్టీ పెట్టే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని పేర్కొంటున్నారు. అదే జరిగితే తెలంగాణ గడ్డపై మరో కొత్త పార్టీ అవతరించనుందనే వాదనలు వినిపిస్తున్నాయి.మరోవైపు.. బీఆర్ఎస్‌లో ఉండగానే సొంత పార్టీపై బహిరంగంగానే విమర్శలు గుప్పించిన కవిత.. పార్టీ నుంచి బయటికి వెళ్లిన తర్వాత ఆ డోసు మరింత పెంచే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మొదట జగదీష్ రెడ్డి, ఆ తర్వాత హరీష్ రావు, సంతోష్ రావులపై విమర్శలు చేసిన కవిత.. ఆ తర్వాత ఎవరిని టార్గెట్ చేస్తారోననే ఉత్కంఠ నెలకొంది.

ఇక పార్టీ నుంచి బయటికి వచ్చిన తర్వాత ఆమె లక్ష్యం ఏంటి అనే ప్రశ్నలు కూడా వెల్లువెత్తుతున్నాయి. బీఆర్ఎస్‌పై ఇప్పటికే తీవ్ర విమర్శలు చేస్తున్న కవిత.. ఇకపై మరింత ఎక్కువగా ఆ పార్టీని టార్గెట్ చేసుకోవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. తాను అధికారంలోకి రాలేకపోవచ్చు, కానీ తాను టార్గెట్ చేసిన వాళ్లను కూడా అధికారంలోకి రాకుండా చూడాలనే పంతంతో కవిత పని చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.బీఆర్ఎస్ పార్టీ నుంచి కవిత సస్పెండ్ కావడం ఇప్పుడు ఎవరికి లాభం అనే చర్చ కూడా ప్రస్తుతం తెలంగాణలో జరుగుతోంది. కవిత ఎపిసోడ్ కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీకి నష్టం చేకూరుస్తుందని, విపక్ష ఓటు బ్యాంకు చీలిపోవడం కాంగ్రెస్ పార్టీకి కలిసొస్తుందని రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్ అంచనా వేస్తున్నారు. అయితే బీఆర్ఎస్ పార్టీ ఓటు బ్యాంక్‌ను కవిత ఎంత మేర చీల్చగలరనే ప్రశ్న కూడా తలెత్తుతోంది. కేసీఆర్ నీడ నుంచి బయటకొచ్చిన కవిత తన ఉనికిని నిలబెట్టుకోవడం అంత ఈజీ కాదనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.అయితే ఇక మీదట కవిత వేయబోయే ప్రతి అడుగు బీఆర్ఎస్‌ను దెబ్బతీసే దిశగానే ఉంటుందని.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరకుండా చేయడమే ఆమె అంతిమ లక్ష్యం కావొచ్చని కూడా రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అయితే రాజకీయాలు చాలా వేగంగా మారుతుంటాయి. మరో రెండేళ్ల తర్వాత పరిస్థితులు ఎలా ఉంటాయో ఇప్పుడే అంచనా వేయడం కష్టం. అప్పటికి మళ్లీ కవిత తన తండ్రి పంచన చేరినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం ఉండదు. ఇప్పటి వరకైతే కవిత, కేసీఆర్ పార్టీ దారులు వేరయ్యాయని.. ఇద్దరి టార్గెట్ వేరనేది సుస్పష్టం.

# పార్టీ దిశగా కవిత అడుగులు

హైదరాబాద్, సెప్టెంబర్ 3, కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇక స్వతంత్రంగా రాజకీయాలు చేయాలని నిర్ణయించుకున్నారు. పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ కేసీఆర్ నిర్ణయం తీసుకోవడంతో ఆ పార్టీ ద్వారా వచ్చిన పదవులన్నింటినీ వదులుకోవాలని



డిసైడయ్యారు. అందులో భాగంగా ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేయాలని అనుకుంటున్నారు. . కవిత ప్రస్తుతం నిజామాబాద్ స్థానిక సంస్థల నుంచి ఎమ్మెల్సీగా ఉన్నారు. కవిత పదవీ కాలం 2028 జనవరి నాలుగో తేదీ వరకూ ఉంది. రెండేళ్ల మూడు నెలల వరకూ పదవీ కాలం ఉంది. కవిత రాజీనామా చేస్తే ఉపఎన్నికలు ఖాయంగా జరుగుతాయని అనుకోవచ్చు. 2022లో జరిగిన నిజామాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో కవిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అప్పట్లో బీఆర్ఎస్ పార్టీకి తిరుగులేని బలం ఉండటంతో పోటీకి ఎవరూ నిలబడలేకపోయారు. అంతకు ముందు అదే స్థానానికి 2020లో జరిగిన ఉపఎన్నికల్లో ఏకపక్షంగా గెలిచారు.ఇప్పుడు ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా చేస్తే మండలి చైర్మన్ వెంటనే ఆమోదించే అవకాశాలు ఉన్నాయి. అంటే ఆ స్థానం ఖాళీ అయిపోతుంది. రెండేళ్లకుపైగా పదవి కాలం ఉన్నందున ఎన్నికల సంఘం ఉపఎన్నిక నిర్వహిస్తుంది. ఆ ఎన్నికలో కవిత పోటీ చేసే అవకాశాలు ఉండకపోవచ్చు. కానీ బీఆర్ఎస్ పార్టీకి అడ్వాంటేజ్ తక్కువగా ఉంటుంది. ఎన్నికల ఫలితాల తర్వాత పార్టీల బలాబలాల్లో పూర్తిగా మార్పు వచ్చింది. నిజామాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పట్టు కోల్పోయింది. బీఆర్ఎస్ అభ్యర్థి పార్లమెంట్ ఎన్నికల్లో మూడో స్థానంలో నిలిచారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు చాలా వరకూ పార్టీలు మారిపోయారు. బీజేపీ కాంగ్రెస్‌లలో చేరిపోయారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఉపఎన్నికలు వస్తే బీఆర్ఎస్ పార్టీ తన ఓటర్లను కాపాడుకోవడం చాలా కష్టం . అందుకే ఆ పార్టీకి చాలా తక్కువ అవకాశాలు ఉంటాయి. అంటే కవిత రాజీనామా చేస్తే.. ఓ ఎమ్మెల్సీ స్థానం కోల్పోయినట్లు అవుతుంది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్యనే పోరాటం జరిగితే.. బీఆర్ఎస్ పరిస్థితి మరింత ఇబ్బందికరంగా ఉంటుంది. కవితకు ఎమ్మెల్సీ పదవి పోతుంది. దాని వల్ల బీఆర్ఎస్ కూ ఒరిగేదేమీ ఉండదు. ఇవన్నీ ఆలోచించి కవిత నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నారు.

# కేసీఆర్.. రూట్ అంతే

హైదరాబాద్, సెప్టెంబర్ 3, "పార్టీ గీత దాటితే? బహిష్కరణ తప్పదు." ఇదే గత రెండు దశాబ్దాలుగా బీఆర్ఎస్ అనుసరించిన నిబంధనఈ పార్టీ, బీఆర్ఎస్‌గా మారకముందే టీఆర్ఎస్‌గా ఉన్నప్పటి నుంచే?క్రమశిక్షణ విషయంలో ఒక్క అడుగు కూడా వెనక్కు తగ్గలేదు. గతంలో గాదె ఇన్నయ్య నేరుగా బహిష్కరణ.విజయశాంతి పార్టీకి వ్యతిరేక వ్యాఖ్యలు వెంటనే వేటు.ఆలె నరేంద్ర హైకమాండ్ ఆదేశం వెంటనే ఎక్స్‌పెల్.భూపతి రెడ్డి బహిష్కరణ.2021లో ఈటల రాజేందర్ ? నేరుగా వేటు.ఈ ఉదాహరణలన్నీ ఒకే సందేశం ఇస్తాయి: "క్రమశిక్షణ అంటే క్రమశిక్షణే. ఎవరికీ మినహాయింపు లేదు." కానీ ఈసారి మాత్రం ఆ నియమంలో మినహాయింపు కనిపిస్తోంది. ఎందుకంటే? పార్టీ అధినేత కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విషయంలో? నేరుగా బహిష్కరణ కాకుండా ? సస్పెన్షన్. ఇదే ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.తీహార్ జైలు నుంచి బయటకొచ్చాక కవిత కొంతకాలం లో ప్రొఫైల్. కానీ 2025లో ? ఆమె పూర్తిగా పొలిటికల్ రీఎంట్రీ ఇచ్చారు. అదీ ? వరుస షాకులతో. షాక్ 1 ? బహిరంగ లేఖ.పార్టీ ఆవిర్భావ దినోత్సవాలపై నేరుగా విమర్శ. "కేడర్ అసంతృప్తిగా ఉంది" అంటూ కేసీఆర్‌కే బహిరంగ లేఖ రాయడం. అంతేకాదు? "కేసీఆర్ దేవుడే? కానీ చుట్టూ దెయ్యాలు" అన్న వ్యాఖ్య.షాక్ 2 ? కేటీఆర్‌పై కౌంటర్. కేటీఆర్ "ఇంటర్నల్ మ్యాటర్స్ బయటికి తీసుకురావొద్దు" అన్న వెంటనే? కవిత స్పందన: "వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చేయాల్సిన పనులు చేయాలి. కేవలం ట్వీట్లు సరిపోవు." ఈ వ్యాఖ్య సూటిగా పార్టీ నంబర్ 2ని టార్గెట్ చేసింది.షాక్ 3 ? కాళేశ్వరం విచారణ నోటీసులపై ధర్నా. పార్టీ దూరంగా ఉంటే? కవిత ఇందిరాపార్క్‌లో బహిరంగంగా ధర్నా చేశారు. షాక్ 4 ? కేటీఆర్ ఏసీబీ విచారణ ? కవిత జగిత్యాల పర్యటన. ఒకే రోజు, వేరు వేరు సందేశాలు.ఇది కేడర్‌లో "సింబాలిక్ స్ప్లిట్"గా మారింది. షాక్ 5 ? తీన్మార్ మల్లన్న వివాదం. బీసీ రిజర్వేషన్ల సభలో మల్లన్న చేసిన వ్యాఖ్యలకు నేరుగా వార్నింగ్. మండలి చైర్మన్‌కు లేఖ రాసి చర్యలు కోరడం. పార్టీ అయితే? నిశ్శబ్దం.షాక్ 6 ? రెండు సభలు, ఒకే రోజు. జులై 26: ఉప్పల్‌లో కేటీఆర్ బీఆర్ఎస్ సభ, కొంపల్లిలో కవిత జాగృతి సభ. ఒకేరోజు, రెండు వేదికలు ? కేడర్ అయోమయానికి గురయ్యారు.షాక్ 7 ? బీసీ సాధన దీక్ష. బీఆర్ఎస్‌తో సంబంధం లేకుండా, స్వతంత్రంగా దీక్ష. "జై బీసీ, జై జాగృతి" నినాదాలు.షాక్ 8 ? కాళేశ్వరం బాంబు. హరీష్ రావు, సంతోష్ రావుల వల్లే అవినీతి మరక అంటిందని ఆరోపణ."నా తండ్రిపై సీబీఐ విచారణనా?" అంటూ కవిత సంచలన వ్యాఖ్య.ఈ వరుస షాకులన్నీ ఒకే సందేశం ఇచ్చాయి: కవిత ఇప్పుడు కేవలం పార్టీ నాయకురాలు కాదు.స్వతంత్ర రాజకీయ సెంటర్ ఆఫ్ పవర్. ఇప్పుడు ప్రధాన ప్రశ్న: కవిత నెక్స్ట్ స్టెప్ ఏంటి?... మూడు మార్గాలు చర్చలో ఉన్నాయి.జాగృతి కార్డు.తెలంగాణ జాగృతి ఇప్పటివరకూ బీఆర్ఎస్‌కు అనుబంధంగానే ఉంది. కానీ ఇప్పుడు అది స్వతంత్ర వేదికగా మారే అవకాశం ఉంది. జాగృతిని పార్టీగా మార్చే ప్రయత్నం?.. లేదా బలమైన ప్రెషర్ గ్రూప్‌గా నిలబెట్టే ప్రయత్నమా?కాంగ్రెస్ దగ్గరితనం. గత కొన్ని నెలలుగా కాంగ్రెస్ నేతలతో ఆమెకు పరోక్షంగా సమన్వయం ఉన్నట్టుగా చర్చలు. కవిత ? కాంగ్రెస్ కలయిక? ఇది రాజకీయంగా షాకింగ్ అయినా? అసాధ్యం కాదు.స్వతంత్ర దారి. ప్రత్యేకంగా బీసీ రిజర్వేషన్ల కార్డు తీసుకుని? "జై బీసీ ? జై జాగృతి" అనే నినాదాలతో కొత్త ప్లాట్‌ఫార్మ్. ఇది మైనార్టీ, దళిత, బీసీ ఓటర్లలో కొత్త కలయికకు దారితీయొచ్చు.మొత్తం మీద? 2025 సంవత్సరం బీఆర్ఎస్‌కి కవిత కల్లోలనామ సంవత్సరంగా మారిపోయింది.క్రమశిక్షణలో కఠినమైన పార్టీ? ఈసారి సస్పెన్షన్ వరకు మాత్రమే వెళ్ళడం ? అదే పెద్ద రాజకీయ సందేశం.

# రేవంత్ మైండ్ గేమ్

హైదరాబాద్, సెప్టెంబర్ 3, తెలంగాణ కాంగ్రెస్ మాత్రం ఒక విషయంలో రాజకీయ చతరతను చాటింది. వ్యూహాత్మకంగా ఎత్తుగడ వేసింది. ముఖ్యంగా రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై విచారణను సీబీఐకి అప్పగించడం రెండు పార్టీలను ఇరకాటంలోకి నెట్టడమేనంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో తమకు ప్రత్యర్థి పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీలను ఇబ్బందుల్లోకి నెట్టేందుకు మాత్రమే సీబీఐకి కాళేశ్వరం ప్రాజెక్టు విచారణను అప్పగించారన్నది వాస్తవం. కాళేశ్వరం ప్రాజెక్టు లో జరిగిన అక్రమాలపై మరింత లోతుగా దర్యాప్తు చేసేందుకు సీబీఐకి అప్పగించాలని శాసనసభ నిర్ణయించినా ముందుగా ముఖ్యమంత్రి తో పాటు మంత్రులు కూడా సీబీఐకి అప్పగించాలని డిసైడ్ అయి శాసనసభలో చర్చ పెట్టి తీర్మానం చేశారు ఎవరు అవునన్నా కాదన్నా తెలంగాణలో ప్రధాన ప్రత్యర్థి బీఆర్ఎస్. దానిని నేరుగా రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలచేత విచారణ చేయించి చర్యలు తీసుకుంటే, ఒకవేళ కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై కేసీఆర్ ను అరెస్ట్ చేయడానికి సిద్ధమయితే అది కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజకీయంగా నష్టం జరుగుతుంది. బీఆర్ఎస్ కు సానుభూతి పెరుగుతుంది. లక్షా నలభై ఏడు వేల కోట్ల రూపాయలు వ్యయం చేసి నిర్మించి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించినా చుక్క నీరు అందకపోగా, మేడిగడ్డ కూలిపోయిందన్న రాజకీయ విమర్శల వరకూ కాంగ్రెస్ చేయవచ్చు. అదే చర్యలకు దిగితే అది కారు పార్టీకి సానుభూతిగా మారి తమకు రాజకీయంగా ఇబ్బందులు ఎదురవుతాయి. అదేసమయంలో బీజేపీ కోర్టులోకి బంతి నెట్టాలని కూడా కాంగ్రెస్ చేసిన ప్రయత్నంగా కనిపిస్తుంది. సీబీఐ విచారణ అంటే అది కేంద్ర ప్రభుత్వం అధినంలో ఉంటుంది. సీబీఐ అంటే కేంద్రం చెప్పినట్లే నడుస్తుందని, దాని జేబు సంస్థ అని కూడా చాలా మంది నమ్ముతారు. అందుకోసమే కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై విచారణను కేంద్రం కోర్టులోకి నెట్టేశారు. సీబీఐ విచారణ అంటే సుదీర్ఘకాలం సాగుతుంది. ఈ విషయం అనేక కేసుల్లో వెల్లడియింది. ఈ కేసులో సీబీఐ విచారణలో ఆలస్యం జరిగితే అది బీజేపీ పై కూడా విమర్శలు చేయడానికి ఉపయోగపడుతుంది. అందుకోసమే తన చేతికి మట్టి అంటకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై విచారణను సీబీఐకి అప్పగించారన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. అయితే కాంగ్రెస్ చేసే విమర్శలను, సీబీఐ విచారణను జనం నమ్ముతారా? లేదా? అన్నది పక్కన పెడితే హస్తం పార్టీకి జరిగే రాజకీయ నష్టం మాత్రం తక్కువగా ఉండటానికే ఈ నిర్ణయం తీసుకున్నారన్న విషయం స్పష్టంగా అర్థమవుతుంది. మరొకవైపు బీజేపీ, బీఆర్ఎస్ పొత్తుకు కూడా రేవంత్ రెడ్డి ఈ నిర్ణయంతో చెక్ పెట్టినట్లయింది మరొకవైపు కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ పరిధిలో ఉన్న 7,072 అవినీతి కేసుల విచారణ పలు కోర్టుల్లో పెండింగ్ లో ఉందని కేంద్ర నిఘా కమిషన్ తన వార్షిక నివేదికలో వెల్లడించింది. దీనిలో 379 కేసులు ఇరవై ఏళ్లకు పైగా పెండింగ్ లో ఉండటం గమనార్హం. విడుదల చేసిన ఈ నివేదిక ప్రకారం.. గతేడాది డిసెంబరు 31 నాటికి 1,506 కేసులు మూడేళ్లలోపు పెండింగ్ లో ఉన్నాయని పేర్కొంది.

ఇది ఎంతగానో ఆందోళన కలిగించే విషయమని కేంద్ర నిఘా కమిషన్ పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకి అప్పగించడంతో ఈ కేసు కూడా ఏళ్లు పట్టే అవకాశముందని అర్థమవుతుంది. దీంతో కాళేశ్వరం కేసులో మళ్లీ ఎన్నికల వరకూ ఏమీ తేలే అవకాశం మాత్రం లేదనే చెప్పాలి.కాశేశ్వరం ప్రాజెక్టుపై విచారణ చేపట్టేందుకు సీబీఐకి అవకాశముంటుందా? అన్న ప్రశ్నకు సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వి. లక్ష్మీనారాయణ తన అభిప్రాయాన్నితెలిపారు.కాళేశ్వరం లో పాత్ర ఉన్నది రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమేనని, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులను విచారించే అధికారం సీబీఐ కి ఉండదని లక్ష్మీనారాయణ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సెక్షన్ 6 నోటిఫికేషన్ ఇచ్చినంత మాత్రాన సీబీఐ విచారణ చేపట్టలేదని ఆయన పేర్కొన్నారు. చి... కేంద్రం కూడా అందుకు ఒప్పుకోవాలని, ఒప్పుకుంటూ కేంద్రం సెక్షన్ 5 నోటిఫికేషన్ జారీ చేస్తేనే సీబీఐ కి అనుమతి వచ్చినట్లుగా భావించాలని లక్ష్మీనారాయణ తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ఇచ్చే సాధారణ అంగీకారం వల్ల సీబీఐ కేసు విచారణ చేపట్టడం సాధ్యం కాదని, సుగాలి ప్రీతి విషయంలో కూడా అదే జరిగిందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నోటిఫికేషన్ ఇచ్చినా.. కేంద్రం సెక్షన్ 5 నోటిఫికేషన్ ఇంకా ఇవ్వలేదు కాబట్టే కేసు నిలిచిపోయిందని లక్ష్మీనారాయణ చెప్పారు.

# నేడు ప్రపంచ పేపర్ బోయ్స్ దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

నగరం నిద్రపోతున్న వేళ... తొలి కోడి కూతకు ముందే అతడు మేల్కొంటాడు.రవి కిరణాలు ప్రసరించక మునుపే.. ఎముకలు కొరికే చలిలోనూ ప్రపంచాన్ని గుప్పిట పట్టి ఆ సంగతులన్నింటినీ ఇంటింటికీ చేరవేస్తాడు. తానెవరో కూడా కన్పించక... ఇలా వచ్చి, అలా వెళ్లిపోతాడు. పేరుకు మాత్రమే అతడు పేపర్ బాయ్...కానీ, అతడో సామాజిక సారథి.. వార్తా పత్రికలను పాఠకులకు చేర్చే నిత్య నూతన వారధి. అతనికి కూడా ఒక రోజు వుందోచ్.. ఈరోజు ప్రపంచ పేపర్ బోయ్స్ దినోత్సవం. తొలి పేపర్ బాయ్‌గా గుర్తింపు పొందిన బార్నీ ఫ్లాహెర్టీ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా సెప్టెంబరు 4న అంతర్జాతీయ పేపర్‌బాయ్ దినోత్సవం జరుపుతున్నారు. మొట్టమొదటి పేపర్ బాయ్ అమెరికాకు చెందిన బార్నీ ఫ్లాహెర్టీ. ఆ రోజుల్లో పేపర్ వెయ్యాలంటే



అక్కడి ప్రజలు నామోషీగా భావించేవారు. బార్నీ మాత్రం డిగ్నిటీ ఆఫ్ లేబర్ అన్నట్టు తన పరిస్థితికి తగ్గట్టు తాను పేపర్ బాయ్‌గా చేస్తే తనకు ఖర్చులకు డబ్బులు వస్తాయని అనుకున్నాడు. అనుకున్నదే తడవుగా పేపర్ బాయ్ గా చేరిపోయాడు. 1833 నాటికి అతడి వయస్సు 10 సంవత్సరాలు. ఆయన అప్పట్లో న్యూయార్క్ సన్ పేపర్ వేసేవాడు. తెల్లవారకముందే దిన పత్రిక ఇంటికి చేరవేస్తుండడంతో ఇతర పేపర్ల వినియోగదారులు సైతం బార్నీ వేసే న్యూయార్క్ సన్ పేపర్‌నే కోరుకున్నారు. దీంతో అనతికాలంలోనే ఆ పత్రిక చందాదారులు రెట్టింపయ్యారు. బార్నీ అనంతరం మరికొందరు పేపర్ బాయ్‌గా చేరినా వారందరికీ అతడే ఆదర్శంగా నిలిచారు. బార్నీ సేవలు గుర్తించిన పత్రికా యాజమాన్యం అతడికి మరిన్ని బాధ్యతలు అప్పగించింది. పేపర్ బాయ్‌గా చాలా మంది పాఠకుల హృదయాల్లో స్థానం సంపాదించిన బార్నీ పుట్టినరోజు (సెప్టెంబర్ 4)ను ఆయా పత్రికా సంఘాల నాయకులు పేపర్ బాయ్స్ డే గా ప్రకటించారు. నాటి నుంచి ప్రపంచంలోని అన్ని పత్రికల యాజమాన్యాలు బార్నీ పుట్టిన రోజున పేపర్ బాయ్స్‌డేగా ఫాలో అవుతున్నాయి. ఇదిలా ఉండగా అమెరికాలోని హ్యూస్టన్‌లో టెక్సాస్ ప్రెస్ అసోసియేషన్ 125 వార్షికోత్సవం సందర్భంగా బార్నీ గౌరవార్థం అతడి కాంస్య విగ్రహాన్ని 2005లో ఏర్పాటు చేసింది. కత్తిమీద సాములాంటిదే పేపర్‌బాయ్ పని అంటే.. ఏదో పేపర్లు తీసుకొని ఉదయం ఇళ్ల వద్ద వేసి వెళ్లిపోతారని అనుకుంటారు అంతా. అయితే ఇందులో ఉన్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఎందరో పాత్రికేయులు రేయింబవళ్లు శ్రమించి సేకరించిన వార్తలను సబ్‌ఎడిటర్లు సరిచేసి ముద్రణ ఆమోదయోగ్యంగా మలుస్తారు. ఆ తర్వాత ముద్రించబడ్డ దిన పత్రికలను పాఠకులకు చేరవేయాల్సిన బాధ్యత పేపర్‌బాయ్‌లదే. తెల్లవారు జామున 3.30 గంటలకు ముందే పేపర్‌బాయ్‌లు నిద్రలేచి సైకిల్‌పై బయలుదేరి పేపర్ కట్టలు వచ్చే పాయింట్లకు చేరుకుంటారు. దినపత్రికలను సర్దుకున్నాక పై అంతస్థులో ఉన్న ఇళ్లకు పేపర్‌ను ఎగర వేసేందుకు తాడుతోనూ, పేపర్‌నే పొట్లంగా మలిచి ఆ కట్టలను సైకిల్‌పై సర్దుకుని బయలు దేరుతారు. తమ ఖాతాదారులకు పత్రికలు వేసుకుంటూ ముందుకు సాగిపోతారు. పేపర్ వేసే క్రమంలో సైకిల్ లేదా ద్విచక్ర వాహనం మరమత్తులకు గురవడం, ఆరోగ్యం బాగలేక నిద్రలేవడం ఆలస్యమైతే ఇక తిట్ల దండకాలే. బిల్లులు సకాలంలో వసూలు చేయకపోతే ఏజెంట్లు జీతాలు ఇవ్వడంలో ఇబ్బందులకు గురిచేయడం ఇలా చాలా బాధలే ఉన్నాయి.... ఎందరో మహనీయులు: భారత రాష్ట్రపతిగా పనిచేసిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విద్యార్థి దశలో పేపర్‌బాయ్‌గా పని చేశారు. తన విద్యార్థి దశలో పుస్తకాల ఖర్చుల కోసం తెల్లవారుజామునే లేచి ఇంటింటా పేపరు వేసేవారు. ఇక ప్రఖ్యాత జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత రాపూరి భరద్వాజ కూడా పేపర్‌బాయ్‌గా పని చేశారు. స్వాతంత్రోద్యమం ఉవ్వెత్తున జరుగుతున్న రోజుల్లో బాలగంగాధర్ తిలక్ సైతం పీపుల్స్‌వార్ పత్రికకు కొన్నాళ్లపాటు పేపర్‌బాయ్‌గా పనిచేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎందరో మహనీయులు, మహాను బావులు పేపర్‌బాయ్‌లుగా పనిచేసిన వారే.

# భగ్గుమంటున్న బంగారం



హైదరాబాద్, సెప్టెంబర్ 3, (న్యూస్ పల్స్)బాబోయ్ బంగారం భగ్గుమంటోంది. సామాన్యులకు అందనంత ఎత్తుకు ఎగబాకుతోంది. ఆగస్టు నెల చివరి పది రోజుల్లోనే భారతదేశంలో బంగారం ధర 100 గ్రాములకు రూ. 30,000 కంటే ఎక్కువ పెరిగింది. ఇది ఇటీవలి నెలల్లో జరిగిన అతిపెద్ద ర్యాలీలలో ఒకటి అని పలువురు మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు.. వచ్చే సీజన్‌కు ముందు ఎక్కువ మంది బంగారం, వెండిని కొనుగోలు చేస్తారనే అంచనాలు ప్రధానంగా బంగారం ధరలు పెరగడానికి కారణం. అంతేకాదు.. దసరా, దీపావళి వంటి పండుగలు వస్తున్నందున వినియోగదారుల డిమాండ్ పెరగడం వల్ల భారతదేశంలో బంగారం ధరలు చారిత్రాత్మక స్థాయికి పెరుగుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. 24 క్యారెట్ల బంగారం అత్యంత ఖరీదైన బంగారం. దీనిని సాధారణంగా పెట్టుబడి ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు. ఇకపోతే, 22 క్యారెట్ల బంగారం, 18 క్యారెట్ల బంగారం ప్రధానంగా ఆభరణాల కోసం ఉపయోగిస్తారు. ఈ క్రమంలోనే చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బంగారం ధర లక్షా పదివేల రూపాయల చేరువకు వచ్చేసింది. బంగారం ధర విపరీతంగా పెరగడానికి ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్నటువంటి పరిస్థితులే కారణమని చెప్పవచ్చు. సెప్టెంబర్ మూడవ తేదీ బుధవారం బంగారం ధర సరికొత్త రికార్డును సృష్టించింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర ఏకంగా రూ.1,06,100లకు చేరింది. 22 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర రూ.97,260లుగా ఉంది. 18 క్యారెట్లతో ఉండే 10గ్రాముల బంగారం ధర రూ. 79,580లు పలుకుతోంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,06,250లుగా ఉంది. అదే 22 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర రూ.97,410లుగా ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,06,100లుగా ఉంది. అదే 22 క్యారెట్ల ధర రూ.97,260 ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.1,06,100ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.97,260 గా ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,06,100లు ఉండగా, అదే 22 క్యారెట్ల ధర రూ.97,260 గా ఉంది.

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం పదిగ్రాముల ధర రూ.1,06,100 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.97,260 లుగా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,06,100 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.97,260 లుగా ఉంది.ఇక, ఇవాళ్టి వెండి ధర విషయానికి వస్తే.. పసిడితో పాటుగానే వెండి కూడా పరుగులు పెడుతోంది. వెండి గ్రాము ధర రూ.136.20లు ఉండగా, కిలో వెండి ధర రూ. 1,36,200లు ధర పలుకుతోంది.

# స్వరాజ్య అనే పదం మొట్టమొదట వాడిన ధీరుడు దాదాభాయ్ నౌరోజీ

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

**-భారత జాతీయ కాంగ్రెస్ వ్యవస్థాపకులలో నౌరోజీ ఒకరు**

**-నేడు ఈ స్వాతంత్ర్య సమరయోధుని జయంతి**

భారత జాతీయ కాంగ్రెస్ స్థాపించక ముందునుంచే స్వాతంత్ర్యం కోసం గళమెత్తిన ధీరుడు, స్వరాజ్య అనే పదం మొట్టమొదట వాడిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు దాదాభాయ్ నౌరోజీ.దాదాభాయ్ నౌరోజీ మంచి విద్యావేత్త, మేధావి, పత్తి వ్యాపారి, తొలితరం రాజకీయ, సామాజిక నాయకుడు. ఇతను 1892 నుండి 1895 వరకు పార్లమెంట్ సభ్యుడిగా యునైటెడ్ కింగ్‌డమ్ హౌస్ ఆఫ్ కామన్స్ లో కొనసాగాడు. ఇతను అలాంటి గౌరవం పొందిన మొదటి ఆసియా వ్యక్తి. ఈయన ను గ్రాండ్ ఓల్డ్ మాన్ ఆఫ్ ఇండియా అని అంటారు. నౌరోజీ భారత జాతీయ కాంగ్రెస్ వ్యవస్థాపకులలో ఒకడు. నౌరోజీ,



ఎ. ఓ. హ్యూమ్, దిన్షా ఎదుల్జీ వాచాతో కలిసి భారత జాతీయ కాంగ్రెస్ ను స్థాపించాడు.1886 నుండి 1887 వరకు, 1893 నుండి 1894 వరకు మరియు 1906 నుండి 1907 వరకు మూడు సందర్భాలలో దాని అధ్యక్షుడిగా పనిచేశాడు.ఇతను రాసిన పుస్తకం పావర్టీ అండ్ అన్‌బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా అనే పుస్తకం భారతదేశం నుండి బ్రిటన్ కు తరలిస్తున్న నిధుల గురించి మాట్లాడిన మొదటి పుస్తకం. భారతదేశంలో తొలితరం పారిశ్రామికవేత్తయైన జె.ఆర్.డి.టాటా లాంటి వారికి ఆయన మార్గదర్శి.నౌరోజీ 1825 సెప్టెంబరు 4 న, అప్పటి బొంబాయి రాష్ట్రంలోని నవసార (ప్రస్తుతం గుజరాత్) అనే ప్రాంతంలో ఒక పార్శీ కుటుంబంలో జన్మించాడు. అతని తండ్రి పలన్‌జీదోరోజి జొరాష్ట్రియన్ మతపురోహితుడు. ఎల్ఫిన్ స్టోన్ పాఠశాలలో చదివాడు. బరోడా మహారాజు మూడవ శాయాజీరావు గైక్వాడ్ సహాయంతో కళాశాల విద్యనభ్యసించాడు. ఆయన 11 సంవత్సరాల వయసులో గుల్బాయిని వివాహం చేసుకున్నారు.తర్వాత తాను చదివిన కళాశాలలోనే గణిత శాస్త్రం, తత్వశాస్త్రం బోధించే ఆచార్యుడిగా నియమితుడయ్యాడు.విద్యారంగంలో కొనసాగుతూనే వాణిజ్యంలోకి కూడా అడుగుపెట్టాడు. వ్యాపార నిమిత్తం 1855 లో ఇంగ్లండు వెళ్ళిన నౌరోజీ భారతదేశపు స్థితిగతులను ఆంగ్లేయులకు విడమరిచి చెప్పాడు. అక్కడ కొంతమంది భాగస్వాములతో కలిసి కామా అండ్ కంపెనీ అనే సంస్థను ప్రారంభించాడు. ఆ కాలంలో బ్రిటన్ లో తొలి భారతీయ కంపెనీ అదే. ఆ కంపెనీ మద్యం, నల్లమందు వ్యాపారం చేస్తుండటంతో కొద్దికాలానికి అందులోనుంచి బయటకు వచ్చాడు. 1859 లో తానే స్వంతంగా దాదాభాయి నౌరోజీ కాటన్ ట్రేడింగ్ కంపెనీని ప్రారంభించాడు. ఆ బాధ్యతలు నిర్వహిస్తూనే లండన్ యూనివర్శిటీ కళాశాలలో గుజరాతీ ఆచార్యుడిగా నియమితుడయ్యాడు.భారతదేశపు రాజకీయాలు, సంస్కృతి, సాహిత్యం మొదలైన విషయాలు చర్చించేందుకు లండన్ ఇండియన్ సొసైటీని ప్రారంభించాడు. భారతీయులు పడుతున్న కష్టాలు గురించి తెలుసుకునేందుకు ఈస్టిండియా అసోసియేషన్ ఏర్పాటు చేశాడు. ఈ సంఘాల ద్వారా భారతీయులు పడుతున్న కష్టాలను గురించి ఆంగ్లేయులపై ఒత్తిడి తేవాలని అతని ఆలోచన. వివిధ సంఘాలను ఏకం చేసి 1885 లో భారత జాతీయ కాంగ్రెస్ ని ప్రారంభించడంలో ముఖ్యమైన పాత్ర పోషించాడు. దానికి మూడు సార్లు అధ్యక్షుడిగా పనిచేశాడు.ఒక కుటుంబంలో సమస్య వస్తే పిల్లలు తండ్రి వైపు ఎలా చూస్తారో, భారతదేశానికి సమస్య వస్తే అతని వైపు చూస్తుందని గాంధీ నౌరోజీని ప్రశంసించాడు.1892 లో నౌరోజీ లండన్ వెళ్ళి అక్కడి లిబరల్ పార్టీ తరఫున పార్లమెంటుకు ఎన్నికయ్యాడు. అలా ఎన్నికైన తొలి భారతీయుడు. పార్లమెంటులో భారతీయుల స్థితిగతులను గురించి వివరిస్తూ, అక్కడి వారికి స్వయంప్రతిపత్తి కలిగించాలని తన గళం వినిపించాడు. బ్రిటన్ భారతదేశం నుంచి సంపదను తరలించుకుపోతూ దేశాన్ని ఎలా దివాలా తీయిస్తుందో ఒక పుస్తకం రాశాడు. ఆ ప్రభావంతో ఆంగ్లేయ ప్రభుత్వం భారత్ లో పరిపాలనా సంస్కరణలు చేపట్టింది. కాంగ్రెస్ లో రెండు వర్గాలుగా ఉన్న అతివాదులు, మితవాదులకు ఇష్టమైన వ్యక్తిగా పేరు పొందాడు. బాలగంగాధర తిలక్, గోపాలకృష్ణ గోఖలే లకు రాజకీయ గురువు.ఇతను 1917 జూన్ 30 న 91 ఏండ్ల వయసులో బొంబాయిలో మరణించాడు. నౌరోజీకి భారతదేశంలో.. యునైటెడ్ కింగ్‌డమ్ రెండింటిలోనూ మరణానంతరం గుర్తింపు లభించింది. 2014లో బ్రిటిష్ ప్రభుత్వం దాదాభాయ్ నౌరోజీ అవార్డులను ప్రవేశపెట్టింది, దీనిని యూకే-భారతదేశ సంబంధాలకు చేసిన కృషిని గౌరవించటానికి ఏర్పాటు చేసింది.ఇండియా పోస్ట్ 1963,1997, 2017లో ఆయన ఫోటోతో పోస్టల్ స్టాంపులను విడుదల చేసి ఆయనను స్మరించుకుంది.

# ప్రాణం కాపాడిన పచ్చబొట్టు

మహబూబ్ నగర్, సెప్టెంబర్ 3,భూమి మీద నూకలు ఉంటే.. చావు చివరి అంచుదాక వెళ్ళినా సరే బతుకుదారు అంటారు పెద్దలు. ఇతడి విషయంలో కూడా అదే జరిగింది. అతడు తన చాతి మీద పొడిపించుకున్న నాయకుడి పచ్చబొట్టు ప్రాణాలు కాపాడింది. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాజకీయాభిమానం ఒక్కోసారి ప్రాణాలు కూడా కాపాడుతుందని ఈ సంఘటన నిరూపించింది.ఉమ్మడి పాలమూరు జిల్లా వనపర్తి పట్టణంలో పీర్ల గుట్ట అనే ఓ ప్రాంతం ఉంది. ఈ ప్రాంతానికి చెందిన తైలం రమేష్ తెలంగాణ ఉద్యమకారుడు. పైగా ఇతడికి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అంటే ప్రాణం. అతని మీద ఉన్న ఇష్టంతో చాతి మీద పచ్చబొట్టు పొడిపించుకున్నారు. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అని కూడా రాయించుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న రమేష్.. భారత రాష్ట్ర సమితిలో కీలక కార్యకర్తగా పనిచేస్తున్నారు. కొంతకాలంగా రమేష్ హైదరాబాద్ లో ఉంటున్నారు. అక్కడ చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. సరిగ్గా మూడు రోజుల క్రితం వనపర్తి వచ్చారు. పీర్లగుట్ట ప్రాంతంలో డబుల్ బెడ్ రూమ్ కాలనీలో తమ బంధువులు నివాసం ఉంటుంటే అక్కడికి వెళ్లారు. ఆదివారం వారు టిఫిన్ పెట్టడంతో తిన్నారు. ఆ తర్వాత ఒకసారి అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు కదిలించినప్పటికీ చలనం లేకపోవడంతో చనిపోయారని భావించారు.రమేష్ చనిపోయాడని కుటుంబ సభ్యులందరూ బంధువులకు సమాచారం అందించారు. అందరూ వచ్చిన తర్వాత అంత్యక్రియలకు ఏర్పాట్లు చేశారు. ఇదే విషయాన్ని నిరంజన్ రెడ్డికి కూడా చెప్పారు. రమేష్ గురించి నిరంజన్ రెడ్డికి తెలుసు కాబట్టి.. ఆయన అంత్యక్రియలకు హాజరు కావడానికి వచ్చారు. అయితే రమేష్ మృతదేహం పై తన పచ్చబొట్టు ఉండడాన్ని చూసి నిరంజన్ రెడ్డి చలించి పోయారు. అంతేకాదు రమేష్ శ్వాస తీసుకుంటున్నట్టు పచ్చబొట్టు ద్వారా నిరంజన్ రెడ్డికి అనిపించింది. వెంటనే అనుమానం వచ్చి.. రమేష్ మృతదేహం మీద ఉన్న పూలమాలలు మొత్తం తీయించారు. అతని పేరు పెట్టి పిలువగా కనురెప్పలు కదిలించినట్టు కనిపించింది. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రికి తీసుకెళ్లిన గంట తర్వాత రమేష్ కళ్ళు తెరిచాడు. దీంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా ఆనందం వ్యక్తం చేశారు. మెరుగైన వైద్యం కోసం వనపర్తి నుంచి నిమ్స్ కు తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు తెలుస్తోంది. ఇదే విషయాన్ని నిరంజన్ రెడ్డి తన అంతరంగికులతో చెప్పుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ సంఘటన తర్వాత రాజకీయాభిమానం కూడా ఒక్కోసారి ప్రాణాలు కాపాడుతుందని నిరూపితమైంది. నిరంజన్ రెడ్డి ఆ సమయానికి రాకపోతే.. రమేష్ చాతి మీద ఉన్న పచ్చబొట్టు చూడకపోతే.. అతడు బతికేవాడు కాదు. బతికి ఉండగానే చితిమంటల్లో కాలేవాడు. అందుకే అంటారు భూమి మీద నూకలు ఉంటే స్మశానం వెళ్ళినా సరే తిరిగి వస్తారని.. రమేష్ విషయంలో అదే నిరూపితమైంది. ఎందుకంటే అతడికి భూమ్మీద నూకలు ఉన్నాయి.

# ఎంగిలి బతుకమ్మ నుంచి సద్దుల బతుకమ్మయవరకు



హైదరాబాద్, సెప్టెంబర్ 3,దసరా నవరాత్రులతో సమానంగా వైభవంగా జరుపుకునే పండుగ బతుకమ్మ. ప్రకృతితో మనిషికి ఉన్న సంబంధం విడదీయరానిది అని చాటిచెప్పే పండుగ ఇది. శరన్నవరాత్రుల్లో తొమ్మిది రోజులు తొమ్మిది అలంకారాల్లో అమ్మవారిని పూజించినట్టే.. 9 రూపాల్లో బతుకమ్మను పూజిస్తారు. ఏటా మహాలయ అమావాస్య రోజు ప్రారంభమై... అమావాస్య, పాడ్యమి, విదియ, తదియ, చవితి, పంచమి, షష్టి, సప్తమి, అష్టమి వరకూ 9 రోజులు జరుపుకుంటారు. బతుకమ్మ పండుగ ప్రారంభమైన మర్నాటి నుంచి దసరా నవరాత్రులు మొదలవుతాయి.ఈ ఏడాది సెప్టెంబర్ 21 మహాలయ అమావాస్య నుంచి 30 దుర్గాష్టమి వరకూ వరకూ బతుకమ్మ జరుపుకుంటారుమొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ మహాలయ అమావాస్య నుంచి బతుకమ్మ మొదలవుతుంది. ఈ రోజు పేర్చే పూలు ముందురోజు తీసుకొచ్చి వాడిపోకుండా నీళ్లలో వేసి మర్నాడు బతుకమ్మ పేర్చుతారు. మొదటి రోజు తమ పూర్వీకులకు అన్నదానం చేసిన తర్వాత బతుకమ్మ పేర్చుతారు..అందుకోనం ఎంగిలిపూల బతుకమ్మ అంటారు. ఈ రోజు బియ్యంతో కలిపి నువ్వులు, బియ్యం పిండి నైవేద్యంగా సమర్పిస్తారు.

రెండో రోజు అటుకుల బతుకమ్మ దసరా నవరాత్రుల మొదటి రోజు...ఆశ్వయుజ మాసం మొదటి రోజున అటుకుల బతుకమ్మ జరుపుకుంటారు. ఈ రోజు తంగేడు, గునుగు, బంతిపూలు, చామంతి, గడ్డిపూలతో రెండు లైన్లలో బతుకమ్మను పేరుస్తారు. ఈ రోజు బెల్లం, అటుకులు నైవేద్యంగా సమర్పిస్తారు. మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మమూడవ రోజు ముద్దపప్పు బతుకమ్మ జరుపుకుంటారు. ఈ రోజు చామంతి, మందారం, సీతమ్మ జడ, రామబాణం పూలు పేర్చి బతుకమ్మను అందంగా అలంకరిస్తారు. గౌరమ్మకు పూజలు చేసి అనంతరం దగ్గరున్న నీటిలో నిమజ్జనం చేస్తారు. ఈ రోజు ముద్దపప్పు, పాలు బెల్లంతో కలిపి నైవేద్యంగా సమర్పిస్తారు నాల్గవ రోజు నాన బియ్యం బతుకమ్మఆశ్వయుజ మాసం తదియ రోజు నాన బియ్యం బతుకమ్మను పేర్చుతారు. తంగేడు, గునుగు పూలతో పేర్చి గౌరమ్మను పెట్టి పూజిస్తారు. నానబెట్టిన బియ్యం, పాలు బెల్లం నివేదిస్తారు ఐదవ రోజు అట్ల బతుకమ్మ అశ్వయుజ మాసం చవితి రోజు అట్ల బతుకమ్మను పూజిస్తారు. ఈ రోజు గౌరమ్మకు గోధుమ అట్లు లేదా బియ్యం పిండితో వేసిన దేసెలు నివేదిస్తారుఆరో రోజు అలిగిన బతుకమ్మఆశ్వయుజ మాసం పంచమి రోజు అలిగిన బతుకమ్మను ఆరాధిస్తారు. ఈ రోజు బతుకమ్మ అలుగుతుందని..ఏమీ తినదని అంటారు. అందుకే నైవేద్యం సమర్పించరు. ఏడో రోజు వేపకాయ బతుకమ్మ ఆశ్వయుజ శుక్ల షష్టి బతుకమ్మ పండుగ ఏడో రోజు వేపకాయల బతుకమ్మను పూజిస్తారు.

# ట్విట్టర్ లో మోడీ తర్వాత జూనియరే...

హైదరాబాద్, సెప్టెంబర్ 3, ) అప్పట్లో తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలకు ముందు కేంద్ర హోంశాఖ మంత్రి హైదరాబాద్ వచ్చారు. పార్టీకి సంబంధించిన మీటింగ్ నిర్వహించారు. ఆ తర్వాత జూనియర్ ఎన్టీఆర్ ను కలుసుకున్నారు. ఆయనతో చాలాసేపు మాట్లాడారు. అప్పట్లో ఈ చర్చ సంచలనం కలిగించింది. ఒకానొక దశలో జూనియర్ ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశం చేస్తారని వార్తలు కూడా వచ్చాయి. కానీ అవి అంతటితోనే ఆగిపోయాయి. అయితే ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ ఏకంగా నేషనల్ వైడ్ సెలబ్రిటీ అయిపోయారు. అంతేకాదు నరేంద్ర మోడీ తర్వాత స్థానాన్ని ఆక్రమించారు.ఇటీవల ఓ ఎమ్మెల్యే జూనియర్ ఎన్టీఆర్ మీద తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో.. ఆయన గురించి చర్చ జరిగింది. ఒకానొక దశలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసి.. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు.. ఆ వ్యవహారం వల్ల జూనియర్ ఎన్టీఆర్ గురించి తీవ్రస్థాయిలో చర్చ జరిగింది. వైసిపి ఈ గొడవ మీద పెట్రోల్ పోసింది. ఫలితంగా కొద్దిరోజులపాటు మీడియాలో చర్చనీయాంశంగా మారింది. జాతీయ మీడియా సంస్థలు ఈ వార్తకు విపరీతమైన ప్రయారిటీ ఇచ్చాయి. ఎందుకంటే అప్పటికే వార్ సినిమా విడుదలైన నేపథ్యంలో.. నేషనల్ మీడియా ఎక్కువగా ఈ విషయం మీద ఫోకస్ చేసింది.జరిగిన గొడవను పక్కనపెడితే ఈ వ్యవహారం వల్ల జూనియర్ ఎన్టీఆర్ ఒకసారిగా నేషనల్ లెవెల్ లో సెలబ్రిటీ అయిపోయారు. ట్విట్టర్ వేదికగా ఆగస్టు నెలలో మనదేశంలో అత్యధికంగా చర్చించుకున్న ప్రముఖుల జాబితాలో నరేంద్ర మోడీ ఫస్ట్ ప్లేస్ లో నిలిచారు. ఇక జూలైలో మూడో స్థానంలో ఉన్న జూనియర్ ఎన్టీఆర్.. ఆగస్టు నెలలో రెండవ స్థానానికి వచ్చారు. ఆగస్టు ఒకటి నుంచి 31 వరకు ఎక్స్ సమాచారాన్ని.. దేశంలో ఉన్న యూజర్ల పోస్టులను లెక్కలోకి తీసుకుంటే ఈ ర్యాంకులు ఇచ్చినట్టు తెలుస్తోంది. జూనియర్ ఎన్టీఆర్ తర్వాత తమిళ హీరో విజయ్.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. టీమిండియా ఆటగాడు గిల్.. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ.. స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ.. టాలీవుడ్ నటుడు మహేష్ బాబు.. లెజెండరీ క్రికెటర్ ధోని.. తమిళ దిగ్గజ కథానాయకుడు రజనీకాంత్ అన్నారు

# కళ్యాణ లక్ష్మి షాద్ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట ,నెక్కొండ మండలంలోని వివిధ గ్రామాలలో మంజూరైన 61 మంది కల్యాణ లక్ష్మి,షాది ముబారక్ లబ్ధిదారులకు నర్సంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజ్ కుమార్,పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, మాదాటి శ్రీనివాస్,నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరు సాయి కృష్ణ, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, మైనార్టీ సెల్ నాయకుడు షేక్ షబ్బీర్, ఎండి అన్వర్,మహ్మద్ అఫ్జల్,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జీఎస్టీ వసూళ్లలో ఆంధ్రా రికార్డ్




విజయవాడ, సెప్టెంబర్ 3, ఏపీలో కూటమి ప్రభుత్వం మరో సరికొత్త రికార్డు సృష్టించింది. జీఎస్టీ వసూళ్లలో గణనీయమైన వృద్ధి సాధించింది. గత ఏడాదితో పోల్చితే రికార్డు స్థాయిలో జీఎస్టీ వృద్ధి నమోదు అయింది. దేశ సగటు వృద్ధి పది శాతం కాగా.. ఏపీలో రెట్టింపు వృద్ధి ఉంది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత జిఎస్టి వసూళ్లలో వెనుకబడి ఉంది. దీంతో విపక్షం సైతం దీనిని ప్రచారాస్త్రంగా మార్చుకుంది. దానికి కారణం లేకపోలేదు. అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. జీఎస్టీ వసూళ్లలో వెనుకబాటు కనిపించడంతో.. ఇదే నా సంపద సృష్టి అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రశ్నించడం ప్రారంభించింది. దీనికి సమాధానం కూడా ఇవ్వలేకపోయింది కూటమి. అయితే గత ఏడాదిగా చేసిన ప్రయత్నం గత నెల నుంచి కనిపించింది. జూలై నెలలో జీఎస్టీ వసూళ్లలో పురోగతి ప్రారంభం అయింది. ఆగస్టు నెలకు సంబంధించి ఏకంగా 21% వృద్ధి కనిపించడం విశేషం.దేశంలో జీఎస్టీ వృద్ధి గత ఏడాదితో పోల్చుకుంటే 10% పెరిగింది. కానీ ఏపీకి వచ్చేసరికి 21 శాతానికి పెరగడం మాత్రం గుర్తించాల్సిన అంశం. 2025 ఆగస్టులో రూ.3989 కోట్ల రాబడి వచ్చింది జిఎస్టి ద్వారా. దేశంలో జీఎస్టీ అమల్లోకి వచ్చాక ఇదే అత్యధిక రాబడి అని అధికారులు చెబుతున్నారు. దేశంలో ఇతర రాష్ట్రాల కంటే చాలా ఎక్కువ. సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, అండమాన్ నికోబార్ దీవులను మినహాయిస్తే జీఎస్టీ వసూళ్లలో ఏపీ అగ్రస్థానంలో ఉంది. గత ఏడాది ఆగస్టులో జిఎస్టి వసూలు రూ.3298 కోట్లు రాగా.. ఈ ఏడాది అదే ఆగస్టులో రూ.3989 కోట్లు రావడం విశేషం.2018 నుంచి జిఎస్టి అమల్లోకి వచ్చింది. అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సంపద సృష్టిస్తామని చంద్రబాబు ప్రకటనలు చేశారు. క్షేత్రస్థాయిలో జీఎస్టీ వసూలు చూస్తుంటే మాత్రం ఇబ్బందికరంగా ఉన్నాయి. వాస్తవానికి 2023 ఆగస్ట తో పోలిస్తే.. 2024 ఆగస్టులో నికర జీఎస్టీ వసూలు 14.38 శాతానికి పెరిగాయి. స్థూల జీఎస్టీ వసూళ్లు అయితే 14.67% వృద్ధిని నమోదు చేశాయి. అయినా సరే రాష్ట్ర ప్రభుత్వం పై విమర్శలు తప్పలేదు. 2024 ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు జీఎస్టీ ద్వారా రూ.21,164 కోట్ల ఆదాయం వచ్చింది.. అదే 2025లో ఇది రూ.22352 కోట్లకు చేరింది. అదే సమయంలో ఇంధన రంగంలో కూడా వృద్ధి పెరిగింది. ఆగస్టు నెలలో జీఎస్టీ వసూళ్ల వివరాలు చెప్పేందుకు ముందుకు వచ్చారు వాణిజ్య పనుల శాఖ చీఫ్ కమిషనర్ బాబు. గత ఏడాదితో పోలిస్తే వసూళ్లు బాగా పెరిగాయని.. పెట్రోల్ అమ్మకాలు పెరగడం వల్ల కూడా ప్రభుత్వానికి ఆదాయం పెరిగిందని చెప్పుకొచ్చారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు జీఎస్టీ పెరుగుతూ వచ్చిందని గుర్తు చేశారు. వాస్తవానికి కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత జీఎస్టీ వసూళ్లు కొన్ని నెలల పాటు తగ్గాయి. దీనిపై విమర్శలు రావడంతో సీఎం చంద్రబాబు స్పందించారు. వరుసగా సమీక్షలు నిర్వహించారు. అవి ఫలితం ఇవ్వడం ప్రారంభించాయి. జీఎస్టీ లో పెరుగుదల మొదలైంది.

# వైజాగ్ చుట్టూ పార్టీల చక్కర్లు

విశాఖపట్టణం, సెప్టెంబర్ 3, సరిగ్గా గమనిస్తే ఏపీలోని ప్రధాన పొలిటికల్ పార్టీలన్నీ వైజాగ్ మీదే పూర్తి ఫోకస్‌తో పని చేస్తున్నాయి. వ్యూహాలు రచిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో బలమైన ముద్ర వేసిన ఆయా పార్టీలు ఇప్పుడు వైజాగ్ తమ కార్య స్థానంగా చేసుకోవాలని చూస్తున్నాయి. వైజాగ్ నుంచి ఉత్తరాంధ్ర మొత్తం వ్యాపించాలనేది వాటి వ్యూహంగా స్పష్టం అవుతోంది. ప్రస్తుతం ఏపీలో టిడిపికి అత్యంత బలమైన ప్రాంతం ఏది అంటే అమరావతి అనే చెప్పాలి. 2019 నుంచి 2424 మధ్యలో జరిగిన పరిణామాలు అమరావతి ప్రాంతంలో టిడిపిని బలమైన శక్తిగా మార్చాయి. అక్కడ రైతులు గ్రామస్తులు టిడిపికి పూర్తి పట్టం కట్టారు. దానితో పాటు వైజాగ్‌ను కూడా తమ గుప్పెట్లో పెట్టుకుంటే రాజకీయంగా తిరుగు ఉండదని టిడిపి భావిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, టిడిపి భావి అధినేత నారా లోకేష్ పదే పదే వైజాగ్ వెళ్లడం పెద్ద కార్యక్రమాలన్నిటికీ వైజాగ్‌ని వేదిక చేసుకోవడం ఆ పార్టీ వ్యూహంపై స్పష్టతనిస్తోంది. అలాగే గూగుల్ టిసిఎస్ లాంటి కార్పొరేట్ కంపెనీలకు వైజాగ్‌ని కేంద్రంగా చేస్తూ ఈ రాష్ట్రంలో మరో సైబరాబాద్‌గా విశాఖకు గుర్తింపు తెచ్చే ప్రయత్నంలో తెలుగుదేశం ఉంది. అమరావతి తోపాటు వైజాగ్‌పై కూడా పూర్తి పట్టు సాధిస్తే భవిష్యత్తులో అడ్డే ఉండదనేది టిడిపి వ్యూహం అంటున్నారు ఎనలిస్ట్ లు రాయలసీమ జిల్లాల్లో బలంగా ఉన్న వైసిపి రాజధాని ప్రాంతంలో మాత్రం బాగా దెబ్బతింది. మూడు రాజధానుల బిల్లు తేవడం, అమరావతి రైతులపై నిర్బంధం వంటివి ఆ ప్రాంత ప్రజలు వైసిపికి దూరం జరిగేలా చేశాయి. ఇప్పటికీ అమరావతిపై పార్టీ స్టాండ్ ఏమిటి అనేది కింది స్థాయి నేతలకూ అర్థం కావడం లేదు. కానీ వైజాగ్‌ను మాత్రం తమ కార్యక్రమాలకు వేదికగా చేసుకోవాలని ఆ పార్టీ తీవ్రంగా ప్రయత్నించింది. తాము అధికారంలో ఉన్న ఐదేళ్లు వైజాగ్ చాలా ప్రాధాన్యత కల్పించింది. ఒకవేళ ఈ ఎన్నికల్లో వైసిపి గెలిచుంటే వైజాగ్‌నే ఏపీకి రాజధానిగా మార్చేసి ఉండేది. ఆ మేరకు ఎన్నికల సమయంలో జగన్ మోహన్ రెడ్డి ఒకటికి రెండుసార్లు ప్రస్తావించారు కూడా.అయితే 2019-24 మధ్య పార్టీ కీలక నేతలు విజయసాయిరెడ్డి, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ లాంటి వాళ్ళ మధ్య కీచులాటలు రియల్ ఎస్టేట్ గొడవలు విశాఖలో పార్టీని దెబ్బతీశాయి. తర్వాత వైవీ సుబ్బారెడ్డిని అక్కడ కీలక నేతగా ఎస్టాబ్లిష్ చేసే ప్రయత్నం చేసినా అప్పటికే ప్రజల్లో వ్యతిరేకత వచ్చేసింది. 24 ఎన్నికల తర్వాత కొంతకాలం సైలెంట్‌గా ఉన్న వైసీపీ ఈమధ్య మళ్లీ దూకుడు పెంచుతోంది. బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్ లాంటి మాజీ మంత్రులు విశాఖ నుంచే ప్రస్తుత ప్రభుత్వంపై ఎదురుదాడి మొదలుపెట్టారు. ఎలాగైనా ఉత్తరాంధ్రలో మళ్ళీ బలపడాలనేది వైసీపీ ఆలోచన. రాయలసీమలో తాము బలంగా ఉన్నామని ఉత్తరాంధ్రలో కూడా బలపడితే తమ కొట్టే ఉండదనేది వైసిపి వ్యూహంగా కనిపిస్తోంది అనే విశ్లేషణలు వెలువడుతున్నాయి.జనసేన మొదటి నుంచి వైజాగ్ మీద పూర్తి స్థాయిలో దృష్టి పెట్టింది. గోదావరి జిల్లాలు జనసేనకు అంతకుముందు ప్రజారాజ్యానికి అండగా ఉన్న మాట వాస్తవం. 2019 ఎన్నికల్లో ఆ పార్టీకి వచ్చిన ఒక్క సీటు కూడా తూర్పుగోదావరి జిల్లా నుంచి. అయినప్పటికీ విశాఖపై పవన్ కల్యాణ్ ప్రత్యేక ప్రేమ చూపిస్తున్నారు. ఆ ఎన్నికల్లో ఆయన భీమవరంతోపాటుగా గాజువాక నుంచి కూడా పోటీ చేశారు. కానీ గెలిస్తే ఆయన అక్కడ స్థానికంగా ఉండరు అనే ప్రచారం ఎక్కువగా జరగడంతో గాజువాకలో ప్రజలు ఓటు వేయలేదు అని జనసేన చెబుతోంది.2019-2024 మధ్య పవన్ కల్యాణ్ వైజాగ్‌లో ముఖ్యమైన కార్యక్రమాలు చేపట్టే ప్రయత్నం చేశారు. అప్పట్లో నోవాటెల్ ఇన్సిడెంట్ ఆయనకు పెద్ద ప్రచారం కల్పించింది. ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా ఆయన ఫోకస్ ఎక్కువగా ఉత్తరాంధ్ర మన్యం ప్రాంతాలపైన ఉంది. స్వయంగా అక్కడ పర్యటించడం, రోడ్లు వేయించడం వంటి కార్యక్రమాలతో పాటుగా ఇటీవల "సేన తో సేనాని" కార్యక్రమాన్ని కూడా వైజాగ్ లోనే నిర్వహించారు పవన్ కల్యాణ్. మెట్రోపాలిటన్ సిటీ అయినందన అన్ని అవకాశాలు ఉన్న విశాఖలో యంగ్ జనరేషన్ ని ఆకట్టుకుంటే జనసేనకు అడ్డే ఉండదనేది ఆయన ఆలోచన. గోదావరి జిల్లాల నుంచి ఉత్తరాంధ్ర వరకు జనసేన ముద్ర బలంగా వేసే వ్యూహంలో పవన్ కల్యాణ్ ఉన్నట్టు రాజకీయ విశ్లేషకుల అంచనా.ఎలాగైనా ఏపీలో బలపడాలని చూస్తున్న బిజెపికి మిగిలిన ఏకైక మార్గంగా వైజాగ్ కనిపిస్తోంది. అందుకే గతంలో కన్నా లక్ష్మీనారాయణ సోము వీర్రాజు ఇలాంటి వాళ్లకు బీజేపీ అధ్యక్ష పదవి కట్టబెట్టిన కమలం పార్టీ మొన్నటి వరకు ఒకప్పుడు వైజాగ్ ఎంపీగా పని చేసిన పురందేశ్వరి, ప్రస్తుతం వైజాగ్ వాసి మాధవ్‌కు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చింది. వైజాగ్‌లో ఉత్తరాది రాష్ట్రాలకు సంబంధించిన జనాభా ఎక్కువగా ఉండటం వాళ్లలో బిజెపికి పట్టు ఉండడంతో ముందు ఆ ప్రాంతంలో బలపడితే తర్వాత నెమ్మదిగా ఏపీలోని మిగతా ప్రాంతాలకు విస్తరించ వచ్చనేది వారి ఆలోచన.ఉమ్మడి చిత్తూరు మినహా రాయలసీమలో వైసిపి, అమరావతి ప్రాంతంలో టీడీపీ, గోదావరి జిల్లాల్లో జనసేన బలంగా కనిపిస్తున్న ప్రస్తుత తరుణంలో వైజాగ్‌ను ఒక అవకాశంగా బీజేపీ భావిస్తోంది అన్న మాట వినిపిస్తోంది. జీవీఎల్ నరసింహారావు లాంటి బీజేపీ నేతలు కూడా నెమ్మదిగా వైజాగ్‌లో పార్టీని విస్తరించే ప్రయత్నం ఎప్పటి నుంచో చేస్తున్నారు. ఇలా అన్ని పార్టీలూ రాజకీయంగా వైజాగ్‌లో ముద్ర వేసే ప్రయత్నంలో పోటీ పడుతున్నాయి. ఇంతకూ వైజాగ్ సహా ఉత్తరాంధ్ర వాసులు ఏ పార్టీని అక్కున చేర్చుకుంటారో కాలమే తేల్చాలి.

# జగన్ తప్పు చేస్తున్నారా,,, రైట్ చేస్తున్నారా



విజయవాడ, సెప్టెంబర్ 3,వైసీపీ చీఫ్ జగన్ తప్పు చేస్తున్నారు. అసెంబ్లీకి గైర్హాజరవుతూ ఆయన తనకు వచ్చే సానుభూతిని కూడా కాదనుకుంటున్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డితో సమాన వయస్కుడు, రాజకీయంలో సహచరుడు అయిన చంద్రబాబు తనకంటే వయసులోనూ, అనుభవంలోనూ చిన్నవాడైన జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దాదాపు మూడున్నరేళ్ల పాటు శాసనసభ సమావేశాలకు హాజరయ్యారు. అవమానాలను భరించారు. జగన్ కాకపోయినా వైసీపీ నేతలు చాలా మంది చంద్రబాబుపై దుర్భాషలాడుతున్నా ఆయన నవ్వుతూ స్వీకరించారు. అదే ఆయనకు వరంగా మారింది. 2024 శాసనసభ ఎన్నికల్లో ఆయనకు సింపతీ తెచ్చి పెట్టడానికి అసెంబ్లీ సమావేశాల్లో మాటలు పడటం కూడా ఒక కారణమని అంగీకరించాలి. ఒక పొరుగున ఉన్న తెలంగాణలోనూ కేసీఆర్ శాసనసభకు వెళ్లడం లేదు. అక్కడ కూడా తన కంటే వయసులో, అనుభవంలో చిన్నవాడైన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండటంతో కేసీఆర్ శాసనసభ సమావేశాలకు దూరంగా ఉన్నారు. అయితే కేసీఆర్ కు ఒక అడ్వాంటేజీ ఉంది. కేసీఆర్ రాకపోయినా బలమైన గొంతుకలు వినిపించే నేతలు బీఆర్ఎస్ లో ఉన్నారు. కేసీఆర్ కు దీటుగా మాట్లాడే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, జగదీశ్వర్ రెడ్డి వంటి వారు అధికార పక్షాన్ని ఇరుకున పెట్టగలరు. కానీ జగన్ కు ఉన్న పది మంది శాసనసభ్యుల్లో అటువంటి వారు లేకపోవడం కొంత ఇబ్బందికరమే. అయినా జగన్ శాసనసభకు వచ్చి అవమానాలు పడినా తర్వాత ఆనందం దక్కుతుందని వైసీపీ నేతలే ఆఫ్ ది రికార్డుగా వ్యాఖ్యానిస్తున్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విసిరిన సవాల్ కు ఏ మేరకు స్పందించాలన్నది చూడాలి. చంద్రబాబు దమ్ముంటే అసెంబ్లీలో చర్చకు రావాలని చంద్రబాబు వైసీపీ నేతలకు సవాల్ విసిరారు. ఎవరిది విధ్వంసమో? ఎవరిది అభివృద్ధో తేల్చుకుందామని అన్నారు. జగన్ శాసనసభకు వచ్చినా ఎద్దేవా చేస్తారు. ఆయన ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన పథకాలు, అభివృద్ధి పనులలో జరిగిన అవినీతిని ప్రశ్నిస్తారు. పవన్ కల్యాణ్, లోకేశ్ లు మాత్రమే కాకుండా చంద్రబాబు ప్రాపకం పొందేందుకు, లోకేశ్ నుంచి మన్ననలను పొందేందుకు టీడీపీ నేతలు ఖచ్చితంగా రెచ్చి పోతారు. అది జగన్ కు అడ్వాంజేజీ అవుతుంది. కొద్ది సమయం అవమానాలు పడినా భవిష్యత్ లో రాజకీయంగా లాభం చేకూరుతుంది. కానీ జగన్ తన మొండి పట్టు వీడటం లేదు. తనకు ప్రతిపక్ష హోదా ఇస్తే తప్ప శాసనసభకు వెళ్లనని భీష్మించుకుని కూర్చున్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం ప్రతిపక్ష హోదా నాలుగేళ్లు ఇవ్వను కాక ఇవ్వదు. కానీ జనం దృష్టిలో జగన్ శాసనసభకు గైర్హాజరవుతున్నారన్న పేరు మాత్రం మూటగట్టుకోక తప్పదు. దాని కంటే కొన్ని రోజులు అవమానాలు భరించడానికి జగన్ సిద్ధమయితే అది తమకు లాభిస్తుందని కొందరు వైసీపీ నేతలు చెబుతున్నప్పటికీ జగన్ చుట్టూ ఉన్న కోటరీ మాత్రం పడనివ్వడం లేదని తెలిసింది. జగన్ శాసనసభ కు వెళ్లనంత వరకూ కూటమి పార్టీ నేతలు సవాళ్ల మీద సవాళ్లు విసురుతూనే ఉంటారు. అంది వచ్చే అవకాశాన్ని జగన్ కావాలని కాదనుకుంటన్నట్లే కనిపిస్తుంది.

# ఇక అమరావతి పరుగులు

అమరావతి, సెప్టెంబర్ 3, అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఏపీ సర్కారు నిర్ణయించింది. ఇందుకోసం స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మొత్తం ఏడు అంశాలకు ఆమోదం తెలిపారు. అలాగే స్పెషల్ పర్పస్ వెహికల్ పరిధిలోకి బయో డిజైన్ ప్రాజెక్టును కూడా చేర్చాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేలా ఏపీ సర్కారు అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే ఏపీ ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళవారం 52వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అమరావతి నిర్మాణ పనులపై ప్రధానంగా దృష్టి సారించారు. రాజధాని అమరావతిలో కీలక నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని చంద్రబాబు ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. అలాగే సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఏడు అంశాలకు ఆమోదం లభించింది. అమరావతిలో కీలక ప్రాజెక్టులు త్వరితగతిన కార్యరూపం దాల్చేలా స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే సీఎం నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు.ఈ స్పెషల్ పర్పస్ వెహికల్ పరిధిలోకి బయో డిజైన్ ప్రాజెక్టును కూడా తీసుకురావాలని సీఆర్డీఏ అధికారులను ఆదేశించారు.




అమరావతిలో హెల్త్ సిటీ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ హెల్త్ సిటీ పరిధిలోనే బయో డిజైన్ ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. ఈ బయో డిజైన్ ప్రాజెక్టు ద్వారా ప్రజారోగ్య సేవలు అందిస్తారు. ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యులు అయ్యేందుకు ఏడు దేశాల నిపుణులు, సంస్థలు సిద్ధంగా ఉన్నాయని చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో బయో డిజైన్ ప్రాజెక్టును కూడా స్పెషల్ పర్పస్ వెహికల్ పరిధిలోకి తేవాలని ఆదేశించారు.మరోవైపు అమరావతిలో గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, ఎన్టీఆర్ విగ్రహం, స్పోర్ట్స్ సిటీ, ఐకానిక్ బ్రిడ్జి, స్మార్ట్ ఇండస్ట్రీస్, రోప్ వే, రివర్ ఫ్రంట్, ఇన్నర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టులు చేపడుతున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టుల కోసం స్పెషల్ పర్పస్ వెహికల్ దోహదపడుతుంది. ఆయా ప్రాజెక్టుల డిజైన్ దగ్గర నుంచి రెవెన్యూ జనరేషన్, నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు ఎస్పీవీనే పూర్తి బాధ్యత వహించనుంది.మరోవైపు అమరావతి రాజధాని ప్రాంతంలో అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్ లైన్స్ మీద చంద్రబాబు కీలక సూచనలు చేశారు. డిజైన్లను ఆమోదించే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని.. అమరావతి ఆకర్షణీయంగా కన్పించేలా ఉండాలని సూచించారు. ప్రతి కట్టడమూ ప్రజలను ఆకర్షించేలా ఉండాలని స్పష్టం చేశారు. రాజధాని పరిధిలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం ముందుకొచ్చిన సంస్థలకు భూములు ఇచ్చేందుకు సీఎం అంగీకారం తెలిపారు. మాస్టర్ ప్లాన్ అవసరాలకు అనుగుణంగా భూ సేకరణ చేపట్టాలంటే రైతులతో మాట్లాడి.. వారికి ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా చేపట్టాలని స్పష్టం చేశారు.

# సీబీఐకి సుగాలి ప్రీతి కేసు

విజయవాడ, సెప్టెంబర్ 3, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో సంచలనం రేపిన సుగాలి ప్రీతి కేసును ఏపీ ప్రభుత్వం మరోసారి కేంద్ర దర్యాప్తు సంస్థకు (సీబీఐ) అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. 2017 ఆగస్టు 18న సుగాలి ప్రీతి మృతదేహం.. కర్నూలులోని పాఠశాల వసతి గృహంలో ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. ఈ ఘటన అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. ఆ తర్వాత వైసీపీ హయాంలో సుగాలి ప్రీతి కేసు సీబీఐకు అప్పగించారు. అయితే దర్యాప్తు తీరు సరిగా జరగకపోవటంతో.. ఈ కేసును మరోసారి రాష్ట్రంలో సంచలనం రేపిన సుగాలి ప్రీతి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సుగాలి ప్రీతి కేసును సీబీఐకు అప్పగించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. వైసీపీ హయాంలో ఈ కేసును సీబీఐకు అప్పగించారు. అయితే దర్యాప్తు సరిగా జరగలేదని భావిస్తున్న నేపథ్యంలో మరోసారి సీబీఐకు అప్పగించాలని నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర దర్యాప్తు సంస్థకు లేఖ రాయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. గురువారం రోజున జరిగే ఏపీ కేబినెట్ సమావేశంలోనూ ఈ విషయంపై చర్చించనున్నట్లు సమాచారం. మరోవైపు 2017 ఆగస్టు 18వ తేదీన సుగాలి ప్రీతి మృతదేహం.. కర్నూలులోని పాఠశాల వసతి గృహంలో కనిపించింది. సీలింగ్ ఫ్యాన్‌కు వేలాడుతూసుగాలి ప్రీతి మృతదేహం కనిపించడం అప్పట్లో సంచలనం రేపింది.మరోవైపు సుగాలి ప్రీతి తల్లి పార్వతి ఇటీవలఈ విషయంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మీద సంచలన వ్యాఖ్యలు చేస్తున్న సంగతి తెలిసిందే. సుగాలి ప్రీతి కేసు వెలుగులోకి తీసుకురావటంలో పవన్ కళ్యాణ్ పాత్ర ఉంది. కర్నూలులో జనసేన కార్యకర్తలతో కలిసి పవన్ కళ్యాణ్ పోరాటంతోనే సుగాలి ప్రీతి కేసు చర్చనీయాంశమైంది. అయితే అప్పట్లో తనకు అండగా నిలిచిన, తన పోరాటానికి మద్దతుగా నిలిచిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు పట్టించుకోవడం లేదంటూ సుగాలి ప్రీతి తల్లి పార్వతి ఆరోపిస్తున్నారు. అయితే జనసేన పోరాటంతోనే ఈ కేసు సీబీఐకు అప్పగించారని.. తమ పోరాటంతోనే సుగాలి ప్రీతి కుటుంబానికి స్థలం, పొలం . వచ్చాయని పవన్ కళ్యాణ్ ఇటీవల ఓ సందర్భంలో వ్యాఖ్యానించారు.

# విశాఖలో గల్లీ బాయ్ గా పవన్

విశాఖపట్టణం, సెప్టెంబర్ 3, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు విశాఖ నగరంతో ఎంతో అనుబంధం ఉంది. సినీ రంగంలో టర్నింగ్ పాయింట్ కు విశాఖపట్నం. రాజకీయాల్లో మార్గదర్శకం చేసింది కూడా ఇదే నగరం. చాలా సందర్భాల్లో ఈ విషయాన్ని చెప్పుకొచ్చారు పవన్ కళ్యాణ్. పవన్ కళ్యాణ్ ఎక్కువగా విశాఖ నగరాన్ని ఇష్టపడడానికి అవే కారణాలు. ఇప్పటి సినిమా హీరోల మాదిరిగా పవన్ కళ్యాణ్ 20 ఏళ్లకే సినిమాల్లోకి రాలేదు. అసలు ఆయన సినిమా రంగంలోకి వచ్చే ఛాన్స్ లేదు. కానీ పవన్ కళ్యాణ్ కు విశాఖ నగరం సినిమాలకు అవకాశం కల్పించింది. అలా సినిమా ఛాన్సుల కోసమే విశాఖ నగరానికి వచ్చిన పవన్ కళ్యాణ్ కు చాలా అనుబంధం ఏర్పడింది. విశాఖ నగరంలో ప్రతి గల్లీ పవన్ కళ్యాణ్ కు తెలుసు. అంత అనుబంధం ఆయనది.సోదరుడు చిరంజీవి సినిమా ఇండస్ట్రీలో మెగాస్టార్. మరో సోదరుడు నాగబాబు నిర్మాతగా ఉన్నారు. మరోవైపు ఆర్టిస్టుగా కూడా రాణిస్తున్నారు. ఆ సమయంలోనే పవన్ కళ్యాణ్ సినిమా ఎంట్రీ ఆలోచన చిరంజీవి భార్యది. అయితే అప్పటికే సిగ్గు, బిడియంతో ఉండేవారు పవన్ కళ్యాణ్. అందుకే యాక్టింగ్ లో శిక్షణ ఇప్పించాలని చిరంజీవి భావించారు. విశాఖ నగరంలో సత్యానంద్ దగ్గర శిక్షణ తీసుకున్న చాలామంది హీరోలు సినిమా రంగంలో రాణించారు. అలా పవన్ కళ్యాణ్ విశాఖ నగరంలో అడుగు పెట్టారు. సంగం-శరత్ థియేటర్ల ప్రాంతంలో అప్పట్లో ఉండేవారు. అలా సత్యానంద్ శిక్షణ లో రాటు తేలిన పవన్ అక్కడ అమ్మాయి.. ఇక్కడ అబ్బాయి సినిమా ద్వారా తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయం అయ్యారు. తొలి సినిమాతో మెగాస్టార్ సోదరుడు గా పరిచయమైన పవన్.. తరువాత వెనుదిరిగి చూసుకోలేదు. సినిమాల జయప జయాలతో పని లేకుండా.. తనకంటూ ఒక స్టార్ డం ఏర్పాటు చేసుకున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలో పవర్ స్టార్ గా ఎదిగారు. అయితే తనకు నటుడిగా అవకాశం ఇచ్చింది విశాఖ నగరం అని సగర్వంగా చెబుతుంటారు పవన్.రాజకీయంగా కూడా పవన్ కళ్యాణ్ కు మార్గదర్శకం చేసింది విశాఖ నగరం. 2019 ఎన్నికల్లో తొలిసారిగా బరిలో దిగింది జనసేన పార్టీ. అప్పుడే పవన్ కళ్యాణ్ గాజువాక నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. అక్కడ త్రిముఖ పోటీలో రెండో స్థానంలో నిలిచారు. ఓటమి చవిచూసినా నియోజకవర్గ ప్రజలకు పల్లెత్తు మాట అనలేదు. పైగా విశాఖ నగరం పై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. విశాఖ ప్రజలకు చాలా సార్లు అండగా నిలిచారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విశాఖ పర్యటనకు వస్తే వైసిపి ప్రభుత్వం మూడు రోజులపాటు నిర్బంధించింది. ఆ సమయంలోనే పవన్ కళ్యాణ్ రాజకీయంగా మరింత రాటుదేలారు. రాజకీయంగా బలమైన ఉనికి చాటుకునే ప్రయత్నం చేశారు. వాస్తవానికి ఉభయగోదావరి జిల్లాల కంటే విశాఖలోనే పవన్ అభిమానులు ఎక్కువ. పవన్ వ్యక్తిత్వాన్ని సమర్థించే వారు ఎక్కువ. అందుకే విశాఖపట్నం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు పవన్ కళ్యాణ్. జనసేన తరపున ఎక్కువమంది ఎమ్మెల్యేలు అయ్యారు కూడా ఈ జిల్లాల నుంచే. పార్టీ ఏటువంటి కార్యక్రమాలు మొదలుపెట్టినా విశాఖని ఎంపిక చేసుకుంటారు. సినీ రంగంతో పాటు రాజకీయ రంగాల్లో గుర్తింపు తీసుకొచ్చింది విశాఖ అని సగర్వంగా చెబుతుంటారు.




# బార్లీ నీళ్ళతో అద్భుతమైన ప్రయోజనాలు- బీపీ, షుగర్ కంట్రోల్..!!



బార్లీ నీళ్లు. ఈ నీళ్లను తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. బార్లీ గింజల్లో అనేక పోషకాలు, ఔషధ విలువలు ఉంటాయి. ఇవి పలు వ్యాధులను నయం చేస్తాయి. గుప్పెడు బార్లీ గింజలను తీసుకుని నీటిలో వేసి మరిగించి ఆ నీటిని వడకట్టి గోరు వెచ్చగా ఉండగానే అందులో కాస్త తేనె, నిమ్మరసం కలిపి తాగేయాలి. ఇలా చేస్తుంటే అనేక లాభాలను పొందవచ్చు. బార్లీ గింజల్లో బీటా గ్లూకాన్ ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా అడ్డుకుంటుంది. దీంతో పాటుగా అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయి. బార్లీ నీటితో ఆరోగ్య పరమైన ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. బార్లీ గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తుంది. దీని వల్ల జీర్ణవ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. దీంతో అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్దకం వంటి సమస్యలు తగ్గుతాయి. అతిగా ఆహారం తింటున్ నవారు బార్లీ నీళ్లను రోజూ తాగుతుంటే ఫలితం ఉంటుంది. బార్లీ గింజల్లో ఉండే బీటా గ్లూకాన్ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. బీపీ నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. బార్లీ నీటిలో అద్భుతమైన డిటాక్సిఫయింగ్ గుణాలు ఉంటాయి. కిడ్నీ స్టోన్లు కరిగిపోతాయి. కిడ్నీల పనితీరు మెరుగు పడుతుంది. బార్లీ గింజల నీళ్లను రోజూ తాగుతుంటే కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని చెబుతున్నారు. ఇక, బార్లీ గింజల్లో పోషకాలు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా అనేక రకాల బి విటవి ్నల్లతోపాటు ఐరన్, మెగ్నిషియ౦ం అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించ౦డంతోపాటు మెటబాలిజం మెరుగు పడేలా చేస్తాయి. దీంతో క్యాలరీలు ఖర్చువుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బార్లీ నీళు ్ల సహజసిద్ధమైన రిఫ్రెషింగ్ డ్రింక్‌లా కూడా పనిచేస్తాయి. దీని ద్వారా శరీరం కోల్పోయిన ద్రవాలు, ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి పొందుతుంది. బార్లీ గింజలను మరిగించే ముందు నీటితో శుభ్రంగా కడగాలి. అర కప్పు గింజలకు 4 లేదా 5 కప్పుల నీళ్లను పోయాలి. స్టవ్‌ను సిమ్‌లో ఉంచి 10 నుంచి 15 నిమిషాల పాటు మరిగించాలి. దీంతో నీళ్లు రెడీ అవుతాయి. ఈ నీళ్లను వడకట్టిన తరువాత గోరు వెచ్చగా ఉండగానే రుచి కోసం తేనె, నిమ్మరసం కలిపి తాగవచ్చు. ఇలా బార్లీ నీటితో అనేక లాభాలను పొందవచ్చు.

# అరటి తొక్కే కదా అని పారేస్తున్నారా..? ఈ ప్రయోజనాలు మిస్? అయినట్లే..!






అరటిపండులో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి వెంటనే శక్తిని అందిస్తాయి. పొటాషియం పుష్కలంగా ఉండటం వల్ల, ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అయితే అందరూ అరటిపండును తిని తొక్కను పడేస్తుంటారు. కానీ అరటి తొక్క వల్ల కూడా చాలా ప్రయోజనాలు ఉన్నాయని మీకు తెలుసా..? దంతాలు తెల్లగా.. పండిన అరటి తొక్కలో పొటాషియం, మాంగనీస్, మెగ్నీషియం ఉంటాయి. ఇవి మీ దంతాలపై ఉన్న పసుపు మరకలను తొలగిస్తాయి. దాంతో పళ్లను ప్రకాశవంతంగా, తెల్లగా మార్చడంలో సహాయపడతాయి. అరటిపండు తొక్క లోపలి భాగాన్ని మీ దంతాల పై సన్నని పేస్ట్ ఏర్పడే వరకు రుద్దండి. ఆ తర్వాత టూత్ బ్రష్ ను తీసుకుని ఆ పేస్ట్ ను రుద్దండి. అలా ప్రతిరోజు రెండు వారాలపాటు చేయండి.' క్యాన్సర్ మాయం అరటిపండు తొక్కల్లో పాలీఫెనాల్స్, కెరోటినాయిడ్లు, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇవి క్యాన్సర్ కారక ఫ్రీ రాడికల్స్ నుంచి శరీరాన్ని కాపాడడంలో చాలా బాగా సహాయపడతాయని వివరిస్తున్నారు. అంతేకాక ఈ తొక్కలను ఎక్కువగా తీసుకోవడం వల్ల యాంటీ ఆక్సిడెంట్ స్థాయిలు పెరిగి క్యాన్సర్ వచ్చే అవకాశం తగ్గుతుందని నిపుణులు సూచిస్తున్నారు. అరటి పండ్లలో ఉన్న విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని కాంతివంతంగా, తేమగా మార్చడంలో సాయపడతాయి. అలాగే ఇవి అకాల వృద్ధాప్య సంకేతాలను కూడా నివారిస్తాయి. ఇక అరటి తొక్కలు.. కంటి కింద ఉబ్బడం, నల్లటి మచ్చలను తగ్గించడంలో సహాయపడతాయి. తొక్కను చిన్న ముక్కలుగా కట్ చేసి.. వాటిని కంటి కింద 15 నిమిషాలు ఉంచండి. అనంతరం తేలికపాటి క్లెన్సర్ తో శుభ్రం చేసుకుంటే సరిపోతుంది. ' అరటి తొక్కలతో కొలెస్ట్రాల్?ను కూడా తగ్గించవచ్చు. అరటి తొక్కలో కరిగే, కరగని ఫైబర్?లను ఉంటాయి. వీటితో పాటు అరటిలోని పోషకాలు కొలెస్ట్రాల్?ను తగ్గించడంలో చాలా బాగా సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. ఫలితంగా గుండె సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గించుకోవచ్చని సూచిస్తున్నారు. అలాగే అరటి తొక్కలను సహజంగా బూట్ల పాలిషింగ్ కోసం ఉపయోగించవచ్చు. వెండి ఆభరణాలను పాలిష్ చేయడానికి వినియోగించుకోవచ్చు. అలాగే అరటి తొక్క లోపలి భాగాన్ని ముఖానికి అప్లై చేయడం వల్ల మంటను తగ్గించి, చికాకుగా ఉన్న చర్మానికి ఉపశమనాన్ని కలిగిస్తుందట. అంతేకాదు చర్మంపై ఉన్న ముడతలను తగ్గించి యవ్వనంగా కనిపించేలా సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు.

# బియ్యంపిండి, బెల్లం, పాలతో సూపర్ టేస్టీ స్వీట్.. ఈజీగా ఇలా చేసుకోండి!

చాలామంది స్వీట్లు తినడం ఇష్టపడతారు. స్వీట్ తినాలంటే బయట స్వీట్ షాప్ నుంచి తెచ్చుకోవలసిన అవసరం లేదు. మన ఇంట్లో ఉండే పదార్థాలతోనే మనం రకరకాల స్వీట్లు తయారు చేసుకొని తినవచ్చు. పంచదారకు బదులుగా బెల్లాన్ని ఉపయోగించి ఆరోగ్యకరమైన సీట్లను కూడా తయారు చేసుకోవచ్చు. ఈరోజు మనం బియ్యం పిండి, బెల్లం, పాలు, నెయ్యి, డ్రై ఫ్రూట్స్ ఉపయోగించి చేసే ఒక సూపర్ స్వీట్ రెసిపీ ని తెలుసుకుందాం. ఈ స్వీట్ తయారీ కి కావలసిన పదార్థాలు బియ్యం పిండి ఒక కప్పు తురిమిన బెల్లం ఒక కప్పు పాలు రెండు కప్పులు నీళ్లు అర కప్పు నెయ్యి ఆరేడు స్పూన్లు జీడిపప్పు 20 బాదంపప్పు 10 యాలుకల పొడి కొద్దిగా తయారీ విధానాన్ని చూద్దాం ముందుగా స్టవ్ ఆన్ చేసి స్టవ్ మీద కడాయి పెట్టుకుని తురిమిన కప్పు బెల్లాన్ని అరకప్పు నీళ్లు పోసి బాగా కరిగించాలి. బెల్లం చిక్కటి పాకం రానవసరం లేదు. బెల్లం మొత్తం కరిగిపోయి చేతి వేళ్లకు అంటుకునేలా చిక్క పడితే చాలు. ఆ తర్వాత బెల్లం లేత పాకాన్ని పక్కన పెట్టుకొని, స్టవ్ మీద పాన్ పెట్టి కప్పు బియ్యం పిండి తీసుకుని వేయించుకోవాలి. మీడియం ఫ్లేమ్ లో నిదానంగా వేయించుకోవాలి. చిన్న మంట మీదే దీనిని తయారు చేసుకోవాలి బియ్యం పిండి నాలుగైదు నిమిషాల పాటు వేగిన తర్వాత మూడు స్పూన్ల నెయ్యి వేసి మరో మూడు నిమిషాల పాటు సన్నని మంటపైన దానిని ఫ్రై చేసుకోవాలి. ఇప్పుడు అందులో రెండు కప్పుల కాచి చల్లార్చిన పాలు నిదానంగా పోస్తూ కలుపుతూ ఉడికించుకోవాలి అలా ఉడుకుతూ ఉన్న బియ్యం పిండిలో లేతగా పట్టుకున్న బెల్లం పాకాన్ని పోయాలి. బాగా కలుపుతూ దగ్గరకు వచ్చేలా ఉడికించుకోవాలి. మధ్య మధ్యలో ఒక చెంచా నెయ్యి వేస్తూ కలుపుకుంటూ ఉండాలి. ఇందులో పెట్టుకునే యాలుకల పొడిని కలుపుకోవాలి. పాన్ నుండి పిండి మిశ్రమం విడి పడేదాకా కలుపుకుని ఆ తర్వాత స్టవ్ ఆఫ్ చేయాలి. ఒక పాన్లో జీడిపప్పు, బాదంపప్పు నెయ్యిలో వేయించుకోవాలి. వేయించిన జీడిపప్పు, బాదంపప్పును మిక్సీలో వేసి కచ్చాపచ్చాగా మిక్సీ చేసుకోవాలి. కొబ్బరి పొడిలో డిప్ చేసి స్టోర్ చేసుకోవటమే ఆపై ఒక ప్లేట్లో నెయ్యి రాసి ఈ మిశ్రమాన్ని పోసి, దాంట్లో దంచి పెట్టుకున్న బాదంపప్పు, జీడిపప్పును వేసి ఇష్టమైన షేప్ లో కట్ చేసుకుని కొబ్బరి పొడిలో డిప్ చేసి బాక్స్ లో స్టోర్ చేసుకుంటే రుచికరమైన స్వీట్ రెడీ అయినట్టే. చాలా సింపుల్ గా చేసుకోగలిగే ఈ స్వీట్ రుచి అద్భుతంగా ఉంటుంది.



# బియ్యంతో బోలెడు ప్రయోజనాలు... ఇలా కూడా వాడొచ్చు!



మనం బియ్యాన్ని నిత్యం ఉపయోగిస్తూ ఉంటాం. బియ్యంతో అన్నం వండుకోవడం మాత్రమే కాకుండా, పిండి వంటలు కూడా చేస్తూ ఉంటాం. అయితే బియ్యంతో ఇంకా ఏం చేయొచ్చు? బియ్యాన్ని ఎన్ని రకాలుగా ఉపయోగించవచ్చు? ఇది మనకు ఎటువంటి ప్రయోజనాలను చేకూరుస్తుంది? వంటి వివరాలను ప్రస్తుతం మనం తెలుసుకుందాం. బియ్యంతో ఈ ప్రయోజనాలు బియ్యం మనకు అనేక రకాలుగా ఉపయోగపడుతుంది. బియ్యాన్ని పిండి చేసి ఆ బియ్యం పిండిలో కొంచెం పాలు, తేనె కలిపి ముఖానికి అప్లై చేస్తే స్కిన్ వైటనింగ్ అవుతుంది. రిఫ్రిజిరేటర్లు, కిచెన్ కప్ బోర్డులు అప్పుడప్పుడు దుర్వాసన వెదజల్లుతూ ఉంటాయి. అటువంటప్పుడు ఒక చిన్న గిన్నెలో బియ్యాన్ని పోసి ఆ బియ్యం గిన్నెను కప్ బోర్డ్ లు, ఫ్రిజ్ లలో ఒక మూలన పెడితే ఆ వాసనను బియ్యం పీల్చేసుకుంటుంది. బియ్యంతో ఇలా కూడా చెయ్యొచ్చు సాధారణంగా మనం డబ్బాలలో నిలువ ఉంచే ఉప్పుకి తడి తగిలితే గట్టిపడుతుంది. గడ్డలుగా మారుతుంది. అలాంటప్పుడు ఉప్పులో కొన్ని బియ్యం గింజలు వేస్తే ఉప్పు గడ్డలు కట్టకుండా ఉంటుంది. అందులో ఉన్న తేమదనాన్ని బియ్యం లాగేస్తుంది.మన మొబైల్ ఫోన్లు, రిమోట్ వంటివి అప్పుడప్పుడు చేతిలోనుంచి జారిపోయి పొరపాటున నీళ్లలో పడుతూ ఉంటాయి. అటువంటి వాటిని బియ్యంలో కప్పి రెండు గంటల పాటు ఉంచితే బియ్యం వాటిలో ఉండే తడిని బియ్యం పీల్చేస్తుంది. బియ్యం మాత్రమే కాదు బియ్యం కడిగిన నీళ్ళు ఉపయోగకరమే చాలామంది సీతాఫలాలు, మామిడి వంటి పండ్లు త్వరగా పక్వానికి రావడానికి బియ్యం నిల్వచేసే డబ్బాలలో బియ్యంతో కప్పి ఉంచుతారు. అప్పుడు అవి సహజంగా త్వరగా పక్వానికి వస్తాయి. ఇక బియ్యం కడిగిన నీళ్లను కూరగాయలు, పండ్లు శుభ్రం చేయడానికి వాడవచ్చు. బియ్యం కడిగిన నీళ్లలో పండ్లను, కూరగాయలను 15 నిమిషాల పాటు ఉంచి శుభ్రం చేస్తే, పంట పొలాలలో ఉన్నప్పుడు వాటిపై పిచికారీ చేసిన పురుగుమందుల ప్రభావం పూర్తిగా పోతుంది. అయితే ఇలా ట్రై చెయ్యండి! బియ్యం కడిగిన నీళ్ళలో బోలెడు పోషకాలు బియ్యం కడిగిన నీళ్లు, ముఖానికి, జుట్టుకి, పాదాలకు, గోళ్ళ సంరక్షణకు వివిధ రకాలుగా ఉపయోగించుకోవచ్చు. బియ్యం కడిగిన నీటిని మొక్కలకు పోస్తే అందులో ఉండే పోషకాలు మొక్కలను చీడపీడల నుంచి, తెగుళ్ల నుంచి రక్షిస్తాయి. ఇలా బియ్యం మనకు అనేక విధాలుగా ఉపయోగపడుతుంది.


# ఈ లక్షణాలు ఉంటే- దానిమ్మ జోలికి అస్సలు వెళ్లొద్దు

పోషకాల గని.. దానిమ్మ. ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకారి. సాధారణంగా రోగనిరోధక శక్తిని పెంచడం నుండి జీర్ణక్రియ, రక్తపోటు నియంత్రణ, మెదడు ఆరోగ్యం, లైంగిక సమస్యలు వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలను ఇది అందిస్తుంది. ఈ కారణంగా, పిల్లల నుండి వృద్ధుల వరకు ఎవరైనా దానిమ్మను మితంగా తీసుకోవచ్చని నిపుణులు సూచిస్తారు. కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దీనిని తినే ముందు జాగ్రత్త వహించాల్సి ఉంటుంది. ఎలర్జీ సమస్యలు ఉన్నవారు: దానిమ్మలో ఉండే కొన్ని ప్రొటీన్లకు శరీరం అతిగా స్పందించడం వల్ల ఎలర్జీ సమస్యలు ఉన్నవారు దీన్ని అస్సలు తినకూడదు. ఇది ఎలర్జీని పెంచి, చర్మంపై ఎరుపు దద్దుర్లు, దురద, వాపు వంటివి కలిగిస్తుంది. పీచు లేదా ఆపిల్ వంటి పండ్లకు ఇప్పటికే ఎలర్జీ ఉన్నవారికి దానిమ్మ వల్ల ఎలర్జీ వచ్చే అవకాశం ఎక్కువ. దానిమ్మ తిన్న తర్వాత ఎలర్జీ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. లో- బీపీ: దానిమ్మలోని శీతల ప్రభావం రక్త ప్రసరణను నెమ్మదిస్తుంది. ఇది రక్తపోటును మరింత తగ్గించవచ్చు. లో- బీపీ సమస్యతో బాధపడుతున్నవారు దానిమ్మ తినకుండా ఉండటం మంచిది. గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవారు: గ్యాస్ట్రిక్ సమస్యలతో బాధపడేవారికి దానిమ్మ హానికరం కావచ్చు. దీని శీతల స్వభావం ఆహారం కావడం వల్ల సరిగా జీర్ణం కాకుండా నిరోధిస్తుంది. ఇది గ్యాస్ట్రిక్ సమస్యలను మరింత తీవ్రతరం చేస్తుంది. జలుబు, దగ్గు సమస్యలు ఉన్నవారు: దానిమ్మ శీతల స్వభావం కారణంగా, జలుబు, దగ్గు ఉన్నవారు దీనికి దూరంగా ఉండాలి. ఇది జలుబు, దగ్గును పెంచడమే కాకుండా ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. శస్త్రచికిత్సకు ముందు: వైద్యులు శస్త్రచికిత్సకు కనీసం రెండు వారాల ముందు దానిమ్మ తినకుండా ఉండమని సిఫార్సు చేస్తారు. దానిమ్మ రక్తం గడ్డకట్టే ప్రక్రియను ప్రభావితం చేయవచ్చు. శస్త్రచికిత్స సమయంలో అధిక రక్తస్రావానికి దారితీస్తుంది.దానిమ్మలో జీర్ణక్రియకు మంచి ఫైబర్ ఉన్నప్పటికీ, కడుపు సమస్యలు ఉన్నవారు దీనిని ఎక్కువగా తినడం మానుకోవాలి. దానిమ్మలోని టాన్సిన్లు కడుపు నొప్పి, గ్యాస్, ఉబ్బరం లేదా డయేరియా వంటి సమస్యలను కలిగిస్తాయి. దానిమ్మను ఎప్పుడు తినవచ్చు? జనీబీ ఓజీఎ ంశ్రీబనీ ఒతినెవ “”భారత్ పై ఆంక్షలు, టారిఫ్ లు విధించండి”.. ఆ 27 దేశాలపై ట్రంప్ ఒత్తిడి” ఉదయం పూట దానిమ్మ తినడం చాలా ప్రయోజనకరం. దీన్ని అల్పాహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు లభిస్తాయి, రోజంతా ఎనర్జీతో ఉండవచ్చు.



# తమిళనాడు ఫేమస్ “ఖుష్బూ ఇడ్లీ”.. ఇలా చేయండి.. ఒక్కసారి తింటే వదిలిపెట్టరు..!

సాధారణంగా ఇడ్లీ టిఫిన్ ను చాలా మంది ఇష్టపడతారు. ముఖ్యంగా పెద్దలు ఈ టిఫిన్ ను ఇష్టంగా తింటారు. ఆయిల్ లేకుండా చేయడంతోపాటు త్వరగా జీర్ణం అవుతుందని ఇడ్లీ తింటుంటారు. మరికొందరు ఆయిల్ ఫుడ్ ఇష్టం లేని వారు కూడా ఇడ్లీని బెస్ట్ ఆప్షన్ గా తీసుకుంటారు. ఇంకా పలు అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడేవారికి వైద్యులు మొదటగా సూచించే టిఫిన్ ఇడ్లీనే. అయితే ఎప్పుడూ రొటీన్ గా ఇడ్లీని తిని బోర్ కొట్టిందా.. అయితే తమిళనాడు ఫేమస్ “ఖుష్బూ ఇడ్లీ” ని ఓసారి ట్రై చేయండి.. తమిళనాడులో హీరోయిన్ ఖుష్బూకు ఫుల్ ఫ్యాన్ బేస్ ఉంది. అక్కడ ఏకంగా ఆమె కోసం గుడి కూడా కట్టేశారంటే అర్థం చేసుకోవచ్చు. అయితే, తమిళనాడులో నటి ఖుష్బూతో పాటు ఖుష్బూ ఇడ్లీ కూడా అంతే ఫేమస్ అని చెబుతుంటారు. మెత్తగా, తెల్లగా ఉండే ఈ ఇడ్లీని సాంబార్ తో కలిపి తింటే అద్భుతంగా ఉంటుందని అంటున్నారు. మనం ఇంట్లో ఎప్పుడూ చేసుకునేలా కాకుండా వెరైటీగా ఖుష్బూ ఇడ్లీ ట్రై చేసేయండి. అందులోకి కావాల్సిన పదార్థాలపై ఓ లుక్కేయండి.. అర కప్పు మినపప్పు, రెండు కప్పుల ఇడ్లీ బియ్యం, పావు కప్పు సగ్గుబియ్యం, రుచికి సరిపడా ఉప్పుతో ఈ ఇడ్లీ చేసుకోవచ్చు. తయారీ విధానం చూస్తే.. ముందుగా బియ్యం తీసుకుని శుభ్రంగా కడిగి పెట్టుకోవాలి. ఆ తర్వాత మినపప్పు, సగ్గుబియ్యం కూడా కడిగి పక్కకు పెట్టుకోవాలి. ఆ తర్వాత ఇవి మునిగేంత వరకు నీళ్లు పోసి మూత పెట్టి 8 గంటల పాటు నానబెట్టాలి.' ఆ తర్వాత వీటిలోని నీటిని తీసేయాలి. తాజా నీటితో కడిగి మిక్సీలో వేసి గ్రైండింగ్ చేసుకోవాలి. ఇప్పుడు ఈ పిండిని బాగా కలిపి మూత పెట్టి రాత్రంతా పులియబెట్టుకోవాలి. ఆ తర్వాతి రోజు మూత తీసి ఉప్పు వేసి కలపాలి. ఆ తర్వాత స్టవ్ ఆన్ చేసి ఈ పిండిని ఇడ్లీ పాత్రలో వేసుకుని ఉడకబెట్టుకోవాలి. టేస్టీ ఖుష్బూ ఇడ్లీ రెడీ అయిపోతుంది.




# పింక్ అవుట్ ఫిట్ లో మెస్మరైజ్ చేస్తున్న బాలయ్య బ్యూటీ!



ప్రస్తుతం సినీ సెలబ్రిటీలు ఎక్కువగా సోషల్ మీడియాను ఫాలో అవుతున్నారు. అందులో భాగంగానే అకేషన్ ఏదైనా సరే అందుకు సంబంధించిన ఫోటోలను అభిమానులతో పంచుకుంటున్నారు. ఇంకొంతమంది ఫాలోవర్స్ ను పెంచుకోవడానికి గ్లామర్ ఫోటోలను షేర్ చేయడమే కాకుండా.. చిత్రవిచిత్రమైన దుస్తులు ధరిస్తూ అలరిస్తున్నారు. ఇంకొంతమంది అందాలు ఆరబోసేలా ఫోటోలు షేర్ చేస్తే.. మరికొంతమంది సాంప్రదాయంగా కనిపించి అబ్బురపరుస్తున్నారు. ఇప్పుడు ఆ జాబితాలోకి బాలయ్య బ్యూటీ ప్రగ్య జైశ్వాల్ కూడా వచ్చి చేరింది. ఇన్స్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫోటోలను ఈ ముద్దుగుమ్మ షేర్ చేసుకుంది. అందులో తన అవుట్ ఫిట్ తో అందరినీ ఆకట్టుకుంది అని చెప్పవచ్చు. అసలు విషయంలోకి వెళ్తే.. ప్రముఖ నటి, మోడల్ అంజనా బోహ్రా ప్రత్యేకంగా డిజైన్ చేసిన పింక్ కలర్ లెహంగా సెట్ ను ప్రగ్యా జైశ్వాల్ ధరించింది. ముఖ్యంగా పెళ్లికి , పండుగలకు ప్రత్యేకంగా దుస్తులు డిజైన్ చేయడంలో ప్రసిద్ధి చెందిన అంజనా తాజాగా ప్రగ్యా జైశ్వాల్ కోసం.. పింక్ కలర్ పట్టు వస్త్రంపై క్లిష్టమైన ఎంబ్రాయిడరీ, మిర్రర్ వర్క్ తో డిజైన్ చేసిన లెహంగాను రూపొందించింది. ఇది ధరించిన ప్రగ్యా జైశ్వాల్ తన అందాన్ని దుస్తులతో మరింత రెట్టింపు చేసుకుందని చెప్పవచ్చు. పింక్ కలర్ లెహంగా ఈమె మేనిఛాయను మరింత మెరిసేలా చేస్తూ.. చూపరులను కూడా ఆకట్టుకుంది. ప్రస్తుతం ప్రగ్యా జైశ్వాల్ ధరించిన ఈ అవుట్ ఫిట్ అభిమానులను మరింత అలరిస్తోంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ప్రగ్యా జైశ్వాల్ కెరియర్ విషయానికి వస్తే.. మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ లో జన్మించింది. పూణె లోని సింబయాసిస్ లా స్కూల్ లో తన విద్యను పూర్తి చేసింది. అక్కడ చదువుకునే సమయంలోనే వివిధ రకాల అందాల పోటీలలో పాల్గొని సక్సెస్ సాధించిన ఈమె.. కళా, సంస్కృతి రంగంలో ఈమె సాధించిన విజయానికి 2014 జనవరి 22న సింబయాసిస్ సాంస్కృటిక్ పురస్కారం కూడా లభించింది. మోడల్ గా కెరియర్ ను మొదలుపెట్టిన ఈమె ఫెమినా మిస్స్ ఇండియా 2018 పోటీలలో పాల్గొని మిస్ ఫ్రెష్ ఫేస్, మిస్ డాన్సింగ్ క్వీన్, మిస్ ఫ్రెండ్ ఆఫ్ ఎర్త్ వంటి టైటిల్స్ ను దక్కించుకుంది. అలాగే రిలయన్స్ డిజిటల్, ఎఫ్బిబి, మిలీనియమ్ హైపర్ మార్కెట్ ఫర్ దుబాయ్ వంటి పాపులర్ బ్రాండ్లకు అంబాసిడర్ గా కూడా వ్యవహరించింది. ఒంటలవతీబితిబవఎవనిబి సినీ ప్రయాణం విషయానికి వస్తే.. 2015లో 'మిర్చి లాంటి కుర్రాడు' సినిమాతో అరంగేట్రం చేసింది. ఆ తర్వాత క్రిష్ దర్శకత్వంలో వచ్చిన 'కంచె' సినిమాలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సినిమాతో ఇటీవల ఉత్తమ నటి విభాగంలో గద్దర్ అవార్డు కూడా అందుకున్న విషయం తెలిసిందే. ఇక ఈ సినిమా తర్వాత బాలకృష్ణ నటించిన అఖండ సినిమాలో ఊహించని పాపులారిటీ దక్కించుకుంది. ఇప్పుడు అఖండ 2 సినిమాలో కూడా నటిస్తోంది



# రూ.30 కోట్ల సినిమా రూ.200 కోట్లకు పరుగులు

కరోనా తర్వాత సినిమా ఇండస్ట్రీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్న విషయం తెల్సిందే. దేశవ్యాప్తంగా థియేటర్లకు జనాలు రావడం చాలా తగ్గిందని, 2020 కి ముందుతో పోల్చితే గడచిన ఐదేళ్లలో థియేటర్‌కి వచ్చే వారి సంఖ్య దాదాపుగా 40 నుంచి 50 శాతం తగ్గిందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అందుకే చాలా సినిమాలు పాజిటివ్ టాక్ దక్కించుకున్నా మినిమం వసూళ్లు సైతం రాబట్టలేక పోతున్నాయి. బాలీవుడ్‌కి చెందిన స్టార్ హీరోల సినిమాలు మినిమం వసూళ్లు సాధించలేక కింద మీద పడ్డ సందర్భాలు ఈ ఐదేళ్ల కాలంలో చాలా చూశాం. అయితే కొన్ని చిన్న సినిమాలు, కంటెంట్ బేస్డ్ సినిమాలు మాత్రం బాక్సాఫీస్‌ను దున్నేస్తున్నాయి. హిందీలోనే కాకుండా ఇతర భాషల్లోనూ వచ్చిన చిన్న సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకుని వందల కోట్ల వసూళ్లు సాధించిన దాఖలాలు చాలానే ఉన్నాయి. . లోకా సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ కంటెంట్‌కి ప్రేక్షకులు బ్రహ్మరథం




పడుతారు అని మరోసారి నిరూపించిన చిన్న చిత్రం 'లోకా : చాప్టర్ 1'. ఈ సినిమా మలయాళంలో రూపొంది ప్రస్తుతం అన్ని భాషల్లోనూ తెగ సందడి చేస్తూ ఉంది. లేడీ ఓరియంటెడ్ మూవీగా విడుదలైన ఈ సినిమా మలయాళ బాక్సాఫీస్ వద్ద అత్యధిక వసూళ్లు సాధించిన లేడీ ఓరియంటెడ్ సినిమాగా ఇప్పటికే నిలిచింది. మొదటి వారం రోజుల్లో దాదాపు రూ.100 కోట్ల వసూళ్లు రాబట్టడం ద్వారా అరుదైన రికార్డ్‌ను ఈ సినిమా సొంతం చేసుకుంది. లాంగ్ రన్‌లో ఈజీగా రూ.200 కోట్లకు పైగా వసూళ్లు సాధిస్తుందని అంటున్నారు. ఇప్పటి వరకు తమిళ ప్రేక్షకులు మాత్రం లోకా సినిమా ను చూశారు, రాబోయే రోజుల్లో ఇతర భాషల ప్రేక్షకులు సైతం ఈ సినిమా ను చూడబోతున్నారు. కనుక ఖచ్చితంగా లోకా సినిమా రూ.200 కోట్లకు మించి వసూళ్లు రాబట్టడం పెద్ద కష్టం ఏమీ కాకపోవచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. కళ్యాణి ప్రియదర్శన్ హీరోయిన్‌గా ఇప్పటి వరకు సౌత్ ఇండియాలో వచ్చిన లేడీ ఓరియంటెడ్ సినిమాల్లో చాలా తక్కువ మాత్రమే వంద కోట్ల వసూళ్లకు చేరువ అయ్యాయి. కానీ లోకా సినిమా మాత్రం ఏకంగా వంద కోట్ల వసూళ్లు క్రాస్ చేసి, రూ.200 కోట్ల వసూళ్ల దిశగా దూసుకు పోతుంది. తక్కువ సమయంలోనే ఎక్కువ వసూళ్లు సాధించడంతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న సినిమాగా అరుదైన రికార్డ్‌ను సొంతం చేసుకుంది. లోకా సినిమాలో హీరోయిన్ గా నటించిన కళ్యాణి ప్రియదర్శన్ ఆకట్టుకుంది. ఆమె కెరీర్ ఆరంభం అయ్యి చాలా సంవత్సరాలు అయింది. ఇన్నాళ్లకు ఒక బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ దక్కింది. నటిగా తనను తాను నిరూపించుకునేందుకు మంచి అవకాశం ఈ సినిమాతో దక్కింది. ఈ థ్రిల్లర్ సినిమాలో చంద్ర పాత్రను ఆమె పోషించడం ద్వారా మంచి పేరును సొంతం చేసుకుంది. దుల్కర్ సల్మాన్ నిర్మాణంలో లోకా డొమినిక్ అరుణ్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాను ప్రముఖ హీరో దుల్కర్ సల్మాన్ సొంత బ్యానర్‌లో నిర్మించాడు. లోకా సినిమా ను ఒక ఫ్రాంచైజీ గా దర్శకుడు రూపొందించబోతున్నట్లు ఇప్పటికే ప్రకటించాడు. అందులో భాగంగా వచ్చిన మొదటి సినిమా ఇది. లోకా చాప్టర్ 1 : చంద్ర సినిమాను చూసిన ప్రతి ఒక్కరూ లోకా చాప్టర్ 2 ఎప్పుడు వస్తుందా అనే ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. ముందు ముందు ఈ యూనివర్స్‌లో రాబోతున్న సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకుంటాయి అని నమ్మకం వ్యక్తం అవుతోంది. ఈ సినిమాను ముందుగానే పాన్ ఇండియా రేంజ్‌లో ప్లాన్ చేసి ఉండాల్సిందని కొందరు అంటున్నారు. కేవలం రూ.30 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ సినిమా థియేట్రికల్ రిలీజ్ ద్వారా దాదాపుగా రూ.200 కోట్లను రాబట్టే అవకాశాలు ఉన్నాయి. ఇతర మార్గాల ద్వారా సినిమా మరో రూ.50 కోట్లకు మించి రాబట్టిన ఆశ్చర్యం లేదు. అంటే కంటెంట్ బాగుంటే సినిమా ఏ స్థాయిలో బిజినెస్ చేస్తుందో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు.

# కిష్కింధపురి ప్రమోషన్స్‌లో కొత్త ప్రయోగం




టాలీవుడ్‌లో హారర్ సినిమాలు ఎప్పుడూ కూడా ఒక డిఫరెంట్ క్రేజ్ అందుకుంటూ ఉంటాయి. కొత్తదనం, థ్రిల్ కోరుకునే సమయంలో హారర్ జానర్ ప్రేక్షకులు ఎక్కువగా కనెక్ట్ అవుతుంది. ఈ లైన్లోనే బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా, అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వం వహిస్తున్న కిష్కింధపురి భారీ హైప్‌ని సొంతం చేసుకుంది. ఇప్పటికే ఫస్ట్ గ్లింప్స్, టీజర్ ఆకట్టుకోగా, ఇప్పుడు ప్రమోషన్స్‌కి యూనిక్ ట్విస్ట్ ఇచ్చారు మేకర్స్. సెన్సార్ నుంచి ం సర్టిఫికెట్ పొందిన ఈ సినిమా ప్యూర్ హారర్ ట్రీట్ ఇవ్వబోతోందని సినిమా యూనిట్ చెబుతోంది. విజువల్‌గా కొత్తదనం, మ్యూజికల్ థ్రిల్లింగ్ సౌండ్ ఎఫెక్ట్స్‌తో ఈ సినిమా ఆడియన్స్‌కి గూస్ బంప్స్ తెచ్చేలా డిజైన్ చేశారని ఇన్‌సైడ్ టాక్. ఇదే సమయానికి ప్రమోషన్స్ కోసం వేసిన సెట్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ప్రతీ సినిమా ప్రమోషన్స్ కోసం టీమ్స్ ఈవెంట్స్, ప్రెస్ మీట్స్ ప్లాన్ చేస్తాయి. కానీ కిష్కింధపురి మేకర్స్ మాత్రం కొంచెం డిఫరెంట్ రూట్‌లో వెళ్లారు. హారర్ మూవీ కంటెంట్‌కి తగినట్లుగా ఓ స్పెషల్ సెట్ నిర్మించి అందులోనే వెబ్ మీడియా, యూట్యూబ్ ఇంటర్వ్యూలు జరుగుతున్నాయి. ఆ సెట్‌లో భయానక వాతావరణం, హారర్ ఎఫెక్ట్స్ క్రియేట్ చేయడం ద్వారా ఆడియన్స్‌కి డైరెక్ట్‌గా సినిమా వైబ్ ఫీల్ చేయించాలన్నది మేకర్స్ స్ట్రాటజీ.ఇప్పటికే సోషల్ మీడియాలో ఆ సెట్‌కి సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. సినిమా రిలీజ్ కాకముందే, ప్రమోషన్స్‌లోనే హారర్ ఫీలింగ్ ఇచ్చేశారు అని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. సాధారణంగా మార్కెటింగ్‌లో కొత్త పంథా ఎంచుకున్నప్పుడు ఆ సినిమా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునే అవకాశం ఎక్కువ. అదే రీతిలో కిష్కింధపురి టీమ్ ఈ సెట్‌తో పాజిటివ్ బజ్‌ని పెంచింది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ కెమిస్ట్రీ, కౌశిక్ పెగళ్లపాటి డైరెక్షన్, టెక్నికల్ టీమ్ విజువల్స్ కలిపి ఈ సినిమాకు మరో స్థాయి క్రేజ్ తెచ్చాయి. సినిమాలో ఏమి చూపించబోతున్నారు అన్నది ఇప్పుడు హాట్ డిస్కషన్‌గా మారింది. మొత్తం మీద, కిష్కింధపురి ప్రమోషన్లలో తీసుకున్న కొత్త ఎక్స్‌పీరిమెంట్ హిట్ అయ్యింది. ఇక సెప్టెంబర్ 12న థియేటర్లలో అడుగుపెట్టబోతున్న ఈ సినిమా ఎలాంటి కిక్కిస్తుందో చూడాలి.

# వరుస భారీ ప్రాజెక్ట్ లు.. హిట్టైతే పాన్ఇండియా హీరోయినే

తమిళ స్టార్ హీరో విజయ్ సేతుపతి ఏస్ సినిమాతో కోలీవుడ్ లోకి అడుగుపెట్టింది హీరోయిన్ రుక్మిణి వసంత్. సప్తసాగరాలు దాటి సినిమాతో ఆమెకు మంచి క్రేజ్ వచ్చింది. ఇప్పుడు శివకార్తికేయన్ మధరాసి సినిమాతో మళ్లీ తమిళ సినిమా ఇండస్ట్రీలోకి తిరిగి వస్తోంది. ఈ సినిమా సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. మధరాసి సినిమాతో పాటు అక్టోబర్ 2న కన్నడ స్టార్ రిషబ్ శెట్టి కాంతారా చాప్టర్ 1 ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈసినిమాలోనూ రుక్మిణీ . ఇలా రెండు భారీ సినిమాల్లో నటించడంతో దేశవ్యాప్తంగా ఆమెకు ఈ భారీ ప్రాజెక్టుల్లో అవకాశాలు వస్తున్నాయి. సప్త సాగరదాటి సినిమా తర్వాక రుక్మిణీ నెమ్మదిగా పాన్ ఇండియన్ స్టార్ గా దేశవ్యాప్తంగా ముద్ర వేస్తోంది. మధరాసి, కాంతారా: చాప్టర్ 1తో పాటు, కేజీఎఫ్ స్టార్ యష్ టాక్సిక్, జూనియర్ ఎన్టీఆర్– ప్రశాంత్ నీల్ ల డ్రాగన్ వంటి భారీ సినిమాలతో అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఇలాంటి భారీ అంచనాలు ఉన్న ఈ రెండు సినిమాలు పాన్ఇండియా రేంజ్ లో హిట్టైతే.. రుక్మిణి ఇండియాలోనే బడా స్టార్ గా ఎదిగిపోవడం ఖాయం. ఇవి ప్రస్తుతం భారతీయ



సినిమాలో అత్యంత డిమాండ్ ఉన్న హీరోయిన్ లలో ఒకరిగా మారే అవకాశం ఉందని ట్రేడ్ నిపుణులు భావిస్తున్నారు.. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఇప్పటివరకు తమిళంలో ఒకే సినిమాలో మాత్రమే నటించినప్పటికీ, రుక్మిణి తన స్క్రీన్ ప్రెజెన్స్, ఆకర్షణీయమైన లుక్స్ తో తమిళ ప్రేక్షకులలో ఇప్పటికే భారీ స్థాయిలో అభిమానులను ఏర్పరచుకుంది. ఇక రాబోయే సినిమాలు బాగా ఆడితే, ఆమె త్వరలోనే పాన్ఇండియా హీరోయిన్ గా ఎలైట్ లిస్ట్ లో చేరుతుంది. ఇప్పటికైతే, అందరి దృష్టి మధరాసి సినిమాపై ఉంది. ఇది కొన్ని రోజుల్లో థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రం ఆమె కెరీర్ లో కీలకం అవుతుంది. ఆమె జాతీయ స్థాయి స్టార్ డమ్ కు టోన్ సెట్ చేసే బ్లాక్‌బస్టర్‌గా మారుతుందా అని అభిమానులు ఆసక్తిగా ఉన్నారు.

# వరంగల్ లో గార్మెంట్స్ ప్రొడక్షన్ షురూ

వరంగల్, సెప్టెంబర్2, వరంగల్‌లో ఏర్పాటు చేసిన కిటెక్స్ గార్మెంట్స్ కంపెనీ తన ఉత్పత్తి ప్రారంభించింది. రోజుకు 1.1 మిలియన్ పిల్లల దుస్తులు తయారు చేయగల సామర్థ్యం దీని సొంతం. త్వరలోనే పూర్తి స్థాయి ఉత్పత్తికి చేరుకుంటామని కంపెనీ యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో కంపెనీ కొత్త మార్కెట్లపై దృష్టి సారించి, రిటైల్ స్టోర్లను ప్రారంభించాలని భావిస్తోంది. అలానే తెలంగాణలో మరో చోట కిటెక్స్ రెండో ప్లాంట్ ఏర్పాటుకు రెడీగా ఉంది.వరంగల్ జిల్లాలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్‌లో పార్క్‌లో ఏర్పాటు చేసిన కేరళకు చెందిన కిటెక్స్ గార్మెంట్స్ ఉత్పత్తిని ప్రారంభించింది. కిటెక్స్ అప్పారెల్ పార్క్స్ అనే అనుబంధ సంస్థ ఈ యూనిట్‌ను నిర్వహిస్తోంది. తెలంగాణలో రెండు పెద్ద ప్రాజెక్టులను కిటెక్స్ ప్రతిపాదించింది. వీటిల్లో ఇది ఒకటి. ఇక వరంగల్‌లో ఏర్పాటు చేసిన కిటెక్స్ యూనిట్ రోజుకు 1.1 మిలియన్ రెడీమేడ్ పిల్లల దుస్తులను ఉత్పత్తి చేయగలదు. ఈ యూనిట్‌కు సంబంధించిన అన్ని కార్యకలాపాలను దాదాపుగా ప్రారంభించామని మేనేజింగ్ డైరెక్టర్ సాబు ఎం. జాకబ్ తెలిపారు.అలానే రానున్న రెండు మూడు నెలల్లోనే పూర్తిస్థాయిలో ఉత్పత్తి సామర్థ్యానికి చేరుకుంటామని జాకబ్ ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త మార్కెట్లపై దృష్టి పెట్టడానికి కిటెక్స్ నయా వ్యూహం రూపొందిస్తోంది. భారతదేశంలో రిటైల్ స్టోర్లను, ఫ్రాంచైజ్ కార్యకలాపాలను ప్రారంభించాలని చూస్తోంది. ఈ నేపథ్యంలో కొత్త యూనిట్ చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని జాకబ్ తెలిపారు.గత సంవత్సరం వరకు కిటెక్స్ తన ఉత్పత్తులన్నింటినీ అమెరికాకు ఎగుమతి చేసేది. అయితే ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయా దేశాల మీద సుంకాల మోత మోగిస్తోన్న సంగతి తెలిసిందే. దీని వల్ల కిటెక్స్ కంపెనీ తన ఎగుమతులను ఇతర దేశాలకు విస్తరించాలని నిర్ణయించుకుంది. ప్రస్తుతం అమెరికాకు ఎగుమతులు 92 శాతానికి పడిపోయాయని జాకబ్ తెలిపారు. కిటెక్స్ ఇప్పుడు యూరప్‌లోని వినియోగదారులను ఆకర్షిస్తోంది. యూకే, రష్యా వంటి దేశాలను కూడా కొత్త మార్కెట్లుగా పరిశీలిస్తున్నామని జాకబ్ చెప్పారు.కిటెక్స్ 2024-25 వార్షిక నివేదిక ప్రకారం కంపెనీ.. ప్రస్తుతం రోజుకు 4,32,000 దుస్తులు తయారు చేసే సామర్థ్యం కలిగి ఉంది. అలానే కిటెక్స్ తెలంగాణలో రెండో ఇంటిగ్రేటెడ్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉంది. ప్రస్తుతం రెండో ఇంటిగ్రేటెడ్ ప్లాంట్ భూమి రిజిస్ట్రేషన్ కోసం కంపెనీ ఎదురు చూస్తోంది. ఈ ప్లాంట్ హైదరాబాద్ సమీపంలోని సీతారాంపూర్‌లో ఉంది. 2023 సెప్టెంబర్‌లో ఇక్కడ భూమి పూజ చేశారు.

250 ఎకరాల భూమికి డబ్బులు చెల్లించినప్పటికీ ఇంకా భూమి రిజిస్ట్రేషన్ కాలేదు. అయితే త్వరలోనే ఈ సమస్యలు పరిష్కారం అవుతాయిన జాకబ్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.అలానే సీతారాంపూర్ ప్లాంట్ 2026, డిసెంబర్ నాటికి పూర్తవుతుందని.. ఇది రోజుకు 1.2 మిలియన్ దుస్తులు తయారు చేసే సామర్థ్యాన్ని కలిగి ఉండబోతుందని ఆయన తెలిపారు. కిటెక్స్ తెలంగాణాలో రూ. 3,000 కోట్ల పెట్టుబడులు పెడుతున్నట్లు ఇదివరకే ప్రకటించింది. అయితే, వార్షిక నివేదికలో ఈ మొత్తాన్ని రూ. 3,550 కోట్లకు పెంచారు.వరంగల్ జిల్లాలోని శాయంపేట హవేలీలో బీఆర్ఎస్ పాలన కాలంలో అనగా 2017లో కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కుకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. దాదాపు రూ.1,350 కోట్లతో 1,150 ఎకరాల్లో ఈ పార్కు పనులు ప్రారంభం అయ్యాయి. అనంతరం సుమారు 22 కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకోగా.. వీటిల్లో చిన్న పిల్లల దుస్తుల తయారీకి సంబంధించిన కిటెక్స్ గార్మెంట్స్ కంపెనీ కూడా ఉంది. ఇది 1,200 కోట్ల రూపాయల వ్యయంతో 187 ఎకరాల్లో పిల్లల దుస్తుల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసింది. ఇప్పుడు ఉత్పత్తిని కూడా ప్రారంభించింది.

## కవిత "సస్పెండ్" తెరపైకి లిక్కర్ స్కామ్..!!

హైదరాబాద్ సెప్టెంబర్2, బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేయడం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం రేపుతోంది. పార్టీ నుంచి ఆమెను సస్పెండ్ చేస్తున్నట్లు అధికారిక ప్రకటన రాగానే వెంటనే ఆమెపై బీఆర్ఎస్ శ్రేణులు దాడి మొదలు పెట్టాయి.నిన్నా మొన్నటి వరకు కవిత విషయంలో ఎటు? తేల్చుకోలేక సంశయంలో పడిన వారంతా ఇప్పుడు ఒక్కొక్కరుగా విమర్శల దాడి మొదలు పెట్టారు. గల్లీ నుంచి స్టేట్ లీడర్లవరకు కవితపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు సైతం కవితకు వ్యతిరేకంగా మాట్లాడటం ఇంట్రెస్టింగ్ గా మారింది.వీడియోలతో ఎటాక్:కవితను బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన నేపథ్యంలో కవిత మద్దతుదారులు వర్సెస్ బీఆర్ఎస్ శ్రేణుల మధ్య సోషల్ మీడియాలో డైలాగ్ వార్ నడుస్తోంది. పార్టీకి నష్టం చేస్తున్న వారిని గురించి చెబితే జాగ్రత్త పడాల్సింది పోయి సస్పెండ్ చేస్తున్నారని కవిత మద్దతుదారులు మండిపడుతున్నారు. 2018 ఎన్నికల సమయంలో గజ్వేల్ లో కేసీఆర్ పై పోటీ చేసిన నాటి కాంగ్రెస్ అభ్యర్థి వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడిన వీడియో వైరల్ అవుతోంది. వీడియోలో ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ. గజ్వేల్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన తనకు హరీశ్ రావు ఫోన్ చేశారని, కేసీఆర్‌ని ఓడించాలని చెప్పారని తెలిపారు. ఎన్నికలకు అయ్యే ఖర్చు మొత్తం చూసుకుంటానని, అంతేకాకుండా అన్ని విధాలుగా అండగా ఉంటానని, కేసీఆర్ ఓడిపోతే అంత మనదేనని తనకు ఫోన్‌లో హరీశ్ రావు చెప్పారని వంటేరు ప్రతాప్ రెడ్డి అప్పట్లో ఆరోపించారు. అయితే ప్రస్తుంత వంటేరు ప్రతాప్ రెడ్డి బీఆర్ఎస్ లోనే ఉన్నా తాజా పరిణామాల నేపథ్యంలో ఈ వీడియోను కవిత అనుచరులు వైరల్ చేస్తున్నారు.తెరపైకి లిక్కర్ స్కామ్:తాజా పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణులు కవితకు వ్యతిరేకంగా ఢిల్లీ లిక్కర్ స్కాన్ ను తెరపైకి తీసుకువస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీకి హరీశ్ రావు తో ఎలాంటి నష్టం, జరగలేదని జరిగిన నష్టం అంతా లిక్కర్ స్కామ్ వల్లేనని ఆరోపిస్తున్నారు. లిక్కర్ స్కామ్ కేసులో స్వయంగా కేసీఆర్ కూతురు చిక్కుకోవడం వ్యక్తిగతంగా కేసీఆర్ తో పాటు పార్టీని డిఫెన్స్ లోకి నెట్టివేసిందని ఈ కేసు రూపంలో కవిత అంటించిన మరక పార్టీకి, కేసీఆర్ కు ఎప్పటికీ పోదంటూ బీఆర్ఎస్ శ్రేణులు పోస్టులు చేస్తున్నారు. విమర్శలు ప్రతివిమర్శలతో కవిత వర్సెస్ బీఆర్ఎస్ మధ్య పాలిటిక్స్ రసవత్తరంగా మారాయి. రాబోయే రోజుల్లో ఎలాంటి పరిణామాలకు దారి తీస్తాయనేది కీలకంగా మారింది.

## మద్యం టెండర్లో గౌడులకు 25 శాతం వాటా కల్పించాలి

నర్సంపేట సెప్టెంబర్2, కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం మద్యం టెండర్లలో గౌడ కులస్తులకు 25 శాతం వాటా కల్పించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ డిమాండ్ చేశారు.పట్టణంలో బుదవారం మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం గౌడ కులస్తులకు మద్యం దుఖాణాలలో 15 శాతంకెటాయించడం జరిగిందన్నారు.కామారెడ్డి లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మేనిపెస్టోలో గౌడ కులస్తులకు మద్యం దుఃఖణాల కేటాయింపులో 25 శాతం ఇస్తామని వాగ్దానం చేసిందన్నారు.కామారెడ్డి డిక్లరేషన్ లో గౌడ్స్ కు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలన్నారు.కామారెడ్డి లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారంగా 25 శాతం వాటా డిక్లరేషన్ విస్మరించడం సరికాదన్నారు.మధ్యం టెండర్లలో 3 లక్షలు కాకుండా 2 లక్షలు కుదించాలని,బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలన్నారు. రెండేళ్లుగా తాటి చెట్ల పైనుంచి పడి చనిపోయిన, గాయపడిన 7 వందల మంది గీత కార్మికులకు పెండింగ్ లో 7 కోట్ల రూపాయల ఎక్స్ గ్రేషియా వెంటనే చెల్లించాలని, జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని,50 సంహాత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుడికి పింఛన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.మోకుదెబ్బ జిల్లా ప్రచార కార్యదర్శిగా శ్యామ్ సుందర్ గౌడ్ నియామకం.....దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన బొమ్మగాని శ్యామ్ సుందర్ గౌడ్ ను మోకుదెబ్బ హన్మకొండ జిల్లా ప్రచార కార్యదర్శిగా నియమించినట్లు మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు.గత రెండేళ్లుగా శ్యామ్ కుమార్ గౌడ్ గౌడ కులస్తులకు చేస్తున్న సేవలను గుర్తించి ఈ పదవిలో నియమించిన ట్లు రమేష్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, హన్మకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు తోటకూరి రాందాస్ గౌడ్, గోపగాని వెంకట్ గౌడ్, జిల్లా సలహాదారులు రామగోని సుధాకర్ గౌడ్,జిల్లా కార్యదర్శి బోడిగే మల్లేశంగౌడ్, మేరుగు మల్లేశంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

- తరగతి గదుల్లో తిరుగుతూ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే..
- కిచెన్ షెడ్ లో వండుతున్న వంటలను పరిశీలించిన ఎమ్మెల్యే.
- .- స్టోర్ రూమ్ లో కందిపప్పు, వంట నూనె, ఇతర వంట సామగ్రిని పరిశీలించిన ఎమ్మెల్యే.
- .- విద్యార్థుల సమస్యలను ఐటీడీఏ పీవో కు ఫోన్ లైన్లో వివరించిన ఎమ్మెల్యే

జయశంకర్ భూపాలపల్లి.భూపాలపల్లి పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతీ తరగతి గదిని ఎమ్మెల్యే తిరుగుతూ విద్యార్థుల వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో విద్యార్థులు తమ సమస్యలను చెప్పుకున్నారు. గత పదేళ్ల కిందట ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ పని చేయడం లేదని కొత్త ఆర్వో ప్లాంట్ కావాలని, వేడి నీటి కొరకు గ్లీజర్, మూడు నెలల నుండి కాస్మోటిక్ సామాగ్రి ఇవ్వడం లేదని, డిజిటల్ క్లాస్ రూమ్స్ కావాలని, క్రీడా సామాగ్రి, దోమలు రాకుండా కిటికీలకు మెష్ డోర్లు ఏర్పాటు చేయాలని, ఫ్యాన్లు కూడా సరిగా తిరగడం లేదని తదితర సమస్యలను ఎమ్మెల్యేకు విద్యార్థులు తెలిపారు. సమస్యలను విన్న ఎమ్మెల్యే వెంటనే ఏటూరునాగారం ఐటిడిఏ పీఓకు ఫోన్ చేసి సమస్యలను వివరించారు. సమస్యలను వీలైనంత త్వరగా ఎస్టిమేట్స్ వేసి పనులను ప్రారంభించి పూర్తయ్యేలా చూడాలని కోరారు. విద్యార్థుల వసతి గృహాన్ని పక్కనున్న భవనంలోకి మార్చాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనాన్ని అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే విద్యార్థులకు మెస్ చార్జీలతో పాటు కాస్మోటిక్ ఛార్జీలను కూడా పెంచినట్లు ఎమ్మెల్యే గుర్తుచేశారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## కర్ణాటక కాంగ్రెస్‌లో మరోసారి ముసలం..

### సిద్ధరామయ్య, డీకే వర్గీయుల మాటల యుద్ధం

న్యూఢిల్లీ: కర్ణాటక కాంగ్రెస్ లో మరోసారి ముసలం మొదలైంది. పదవుల పంచాయితీ మళ్లీ మొదటికొచ్చింది. అధికారంలోకి రాగానే సీఎం పదవి కోసం డీకే శివకుమార్ , సిద్ధరామయ్య తలపడగా మరోసారి అత్యున్నత పదవి కోసం కాంగ్రెస్‌లో కుమ్ములాటలు జోరందుకున్నాయి. సీఎం పదవి నుంచి సిద్ధరామయ్యని తప్పించి ఆ స్థానంలో డిప్యూటీ సీఎంగా ఉన్న డీకే శివకుమార్‌ను కూర్చోబెట్టాలంటూ మెజారిటీ ఎమ్మెల్యేలు గత కొంతకాలంగా డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ వివాదం వేళ డీకే శివకుమార్ బీజేపీలో చేరబోతున్నారన్న ప్రచారం జోరందుకుంది. ఇప్పుడు తాజాగా మరో ట్విస్ట్ చోటు చేసుకుంది.డీకే, సిద్ధరామయ్య వర్గీయులు పరస్పరం విమర్శలు చేసుకుంటున్నారు. ఒకరిపై ఒకరు మాటల యుద్ధానికి దిగుతున్నారు. ఈ క్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు బీజేపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు అని బహిరంగంగానే వ్యాఖ్యలు చేస్తున్నారు. మాజీ మంత్రి కేఎన్ రాజన్న బీజేపీలో చేరబోతున్నారంటూ ఎమ్మెల్యే హెచ్‌సీ బాలకృష్ణ ఇటీవలే కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. రాజన్న రాష్ట్ర సహకార మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. రాహుల్ గాంధీ ఓట్ల చోరీ ఆరోపణలపై వ్యతిరేక గళం వినిపించడంతోనే ఆయనను గత నెల పదవి నుంచి తప్పించారు.



ఈ నేపథ్యంలో తన తండ్రి రాజన్న పార్టీ మారుతున్నారని ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్సీ, మాజీ మంత్రి తనయుడు రాజేంద్ర రాజన్న తీవ్రంగా స్పందించారు. బీజేపీలో చేరే బృందంలో బాలకృష్ణ ఉన్నారంటూ ఆరోపించారు. సీఎం పదవి కోసం పాకులాడుతున్న నేత (డీకే శివకుమార్‌ను ఉద్దేశించి) వెంట వెళ్లబోతున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తన తండ్రికి వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారంటూ డీకే పేరును ప్రస్తావించకుండా విమర్శలు చేశారు. తాము సీఎం సిద్ధరామయ్యకు సన్నిహితులం కాబట్టే ఇలా చేస్తున్నారని మండిపడ్డారు. తన తండ్రి పదవి పోవడం వెనుక రహస్య హస్తం ఉందంటూ ఆరోపణలు గుప్పించారు. ఇలా సిద్ధరామయ్య, డీకే వర్గీయులు ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకోవడం కర్ణాటక కాంగ్రెస్‌లో మరోసారి అలజడి మొదలైంది.

## నిరుపేదలందరికీ ఆహార భద్రత : అంకతి సత్యం

నిడమనూరు, సెప్టెంబర్ 03 : నిరుపేదలందరికీ ఆహార భద్రతే ప్రభుత్వ లక్ష్యమని నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. మండలంలోని మార్లగడ్డ క్యాంప్,

మారుతీవారిగూడెం పంచాయతీల్లో ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన చౌక ధరల దుకాణాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలు రేషన్ దుకాణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ



కార్యక్రమంలో నాయకులు ముంగి శివ మారయ్య, కొండా శ్రీనివాసరెడ్డి, అంకతి కృష్ణయ్య, బుర్రి వెంకన్న, మార్తి సురేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఉమ్మడి వల్లభ రెడ్డి, దోరెపల్లి సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

## గని ప్రమాద ఘటనల్లో కారుణ్య వారసులకు గ్రేడ్-3 క్లర్క్ పోస్టులు



రామవరం, సెప్టెంబర్ 03 : గని ప్రమాదాల్లో మరణించిన ఉద్యోగుల వారసులకు ఇచ్చే కారుణ్య నియామకాల్లో పట్టభద్రులైన అభ్యర్థులకు క్లరికల్ గ్రేడ్-3 పోస్టులను ఇవ్వడానికి సింగరేణి యాజమాన్యం అంగీకరించింది. ఈ మేరకు గుర్తింపు కార్మిక సంఘంతో జరిగిన 51వ నిర్మాణాత్మక సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో త్వరలోనే సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తో యాజమాన్యం ద్వైపాక్షిక ఒప్పందం, అనంతరం డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో త్రైపాక్షిక ఒప్పందం చేసుకోనుంది.గతంలో ఈ విద్యార్హత కలిగిన వారు జనరల్ అసిస్టెంట్‌గా మాత్రమే పనిచేసే అవకాశం ఉండేది. అయితే 2009లో జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం టెక్నికల్ డిగ్రీలైన మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ ఇంజినీరింగ్, డిప్లొమా (మైనింగ్/ మెకానికల్ /ఎలక్ట్రికల్), ఐటీఐ (ఎలక్ట్రికల్/ఫిట్టర్/వెల్డర్) కోర్సులు పూర్తి చేసిన వారికి విద్యార్హతలకు తగిన ఉద్యోగాలు కల్పించడానికి అంగీకరించారు. తాజాగా డిగ్రీ అర్హతను కూడా చేర్చి గ్రేడ్ -3 క్లర్క్ ఉద్యోగాలను కల్పించడానికి నిర్ణయించడం జరిగింది. అయితే ఒకవేళ మరణించిన ఉద్యోగి కుటుంబంలో అర్హులైన టెక్నికల్ డిగ్రీ ఉన్న వారసులు లేనిపక్షంలోనే డిగ్రీ అర్హత ఉన్న వారిని గ్రేడ్ 3 క్లర్క్ పోస్టు అభ్యర్థిత్వానికి పరిశీలించడం జరుగుతుంది.ఈ ఏడాది జూన్ 27వ తేదీన జరిగిన డైరెక్టర్ (పర్సనల్) స్థాయి నిర్మాణాత్మక సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ చేసిన ప్రతిపాదనపై యాజమాన్యం స్పందించి ఒక అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ సబంధిత అంశంపై లోతుగా చర్చించి నివేదికను సమర్పించింది. దీనిపై సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ సానుకూలంగా స్పందించారు. ఇకపై గని ప్రమాదాల్లో మృతి చెందిన కార్మికుల పట్ల సానుభూతితో స్పందించి వారి కుటుంబంలో డిగ్రీ విద్యార్హతలు గల వారసులకు గ్రేడ్ 3 క్లర్క్ పోస్టుకు అర్హత కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. సంస్థలో గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల లభ్యతను బట్టి కంపెనీ వీరికోసం నిర్వహించే ప్రత్యేక పరీక్షలో డిగ్రీ అర్హత గల వారసులు పాల్గొనాల్సి ఉంటుందని, పరీక్షలో పాసైన వారు మాత్రమే గ్రేడ్ 3 క్లర్క్ పోస్టుల నియామకానికి అర్హత సాధిస్తారు. గ్రేడ్ 3 క్లర్క్ పోస్టుల అర్హత పరీక్షలో ఉత్తీర్ణులు కాని వారసులను క్యాటగిరి ఒకటి జనరల్ అసిస్టెంట్ గా గుర్తిస్తూ ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుంది.

## సీఏఏ కింద ముగ్గురు విదేశీయులకే పౌరసత్వం కల్పించాం: అస్సాం సీఎం



గౌహతి: అస్సాంలో కేవలం ముగ్గురు విదేశీయులకు మాత్రమే పౌరసత్వ సవరణ చట్టం 2019 కింద భారతీయ పౌరసత్వాన్ని కల్పించినట్లు సీఎం హిమంత బిశ్వ శర్మ తెలిపారు. మొత్తం 12 మంది దరఖాస్తు చేసుకోగా, దాంట్లో ముగ్గరికే పౌరసత్వం ఇచ్చినట్లు చెప్పారు. సీఏఏ ద్వారా లక్షల సంఖ్యలో విదేశీయులు పౌరసత్వం పొందే అవకాశాలు ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్న నేపథ్యంలో అస్సాం సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు.పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకున్న మరో 9 మంది అంశం పర్యశీలినలో ఉన్నట్లు సీఎం వెల్లడించారు. సుమారు 20 నుంచి 25 లక్షల మందికి అస్సాంలో పౌరసత్వం ఇస్తారని ఆరోపణలు వస్తున్నాయని, కానీ ఇప్పటికి 12 దరఖాస్తులే అందాయని, దీన్ని బట్టి మీరే అర్థం చేసుకోవాలని సీఎం అన్నారు. కొత్త సీఏఏ చట్టం కింద పౌరసత్వం పొందిన తొలి వ్యక్తిని డులన్ దాస్‌గా గుర్తించారు. అతని వయసు 50 ఏళ్లు. ఆగస్టు 2024లో ఆయనకు భారతీయ పౌరసత్వం వచ్చింది.బంగ్లా, పాక్, ఆఫ్ఘన్ దేశాల్లో మతపరమైన వేధింపులకు గురై భారత్‌లో ఆశ్రయం కోసం వచ్చిన హిందువులు, సిక్కులు, జైనులు, క్రైస్తవులు, బౌద్ధులకు పౌరసత్వం కల్పించేందుకు సర్కారు సీఏఏ చట్టాన్ని తయారు చేసింది. అయితే 2014, డిసెంబర్ 31వ తేదీ లోపు ఇండియాలోకి ప్రవేశించి, అయిదేళ్లు పూర్తి చేసుకున్న వారికి పౌరసత్వం ఇవ్వనున్నారు.

### తొగుట మండలంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి పర్యటన

సిద్దిపేట ,తొగుట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఓ పి రిజిస్టర్, అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. 30 కి పైగా ఓపి ఉన్నారని రోజు ఆసుపత్రికి పేషంట్ లు తాకిడి బాగా ఉంటుందని మెడికల్ ఆఫీసర్ రాధా కృష్ణ కలెక్టర్ కి తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సీజనల్ వ్యాధులకు సంబంధించి చికిత్స తో పాటు ఇంటిలో దోమలు ఉండకుండా జాగ్రత్త చర్యలు తెలపాలని సూచించారు. ల్యాబ్ కి వెళ్ళి ఎన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తున్నారు, టీ హబ్ కి పంపిన శాంపిల్స్ రిజల్ట్ గూర్చి ఆరా తీశారు. ఫీవర్ తగ్గని వారికి డెంగ్యూ ఇతరత్రా పరీక్షల కోసం టి హబ్ కి పంపిస్తున్నామని పంపిన మరుసటి రోజే రిజల్ట్స్ వస్తాయని ల్యాబ్ టెక్నీషియన్ కలెక్టర్ కి తెలిపారు. ఆయుష్ వైద్యాన్ని మెరుగుపరచాలని ఆయుష్ డాక్టర్ నీ ఆదేశించారు. ఆసుపత్రి చుట్టూ శుభ్రం జిల్లా మొత్తం ఉద్యోగులతో మెగా ప్లాంటేషన్ డ్రైవ్ రోజు మొక్కలు నాటాలని అధికారులకు తెలిపారు.అనంతరం తొగుట మండలంలోనీ తుక్కపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

# పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ నిర్మాణానికి రూ.1కోటి విరాళం ప్రకటించిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్



అమరావతి/కర్నూలు(విజయసారథి):అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ నిర్మాణానికి టిజివి సంస్థల తరుపున రూ.1కోటి రూపాయలు విరాళంగా ఇస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ ప్రకటించారు. అమరావతిలోని తూళ్లూరు.. పెదపరిమి ప్రాంతంలో ఏపీ ప్రభుత్వం, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహంతో పాటు ఆడిటోరియం, స్మృతివనం ఏర్పాటుచేయనున్నాయి. ఇందుకోసం కూటమి ప్రభుత్వం 6.8 ఎకరాల భూమిని కేటాయించింది. వీటి శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, టి.జి భరత్ నారాయణ, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, కొలికపూడి శ్రీనివాస రావు, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ ఈ గొప్ప కార్యక్రమానికి ఫస్ట్ డొనేషన్‌గా మా టీజీవీ సంస్థల తరపున 1 కోటి రూపాయలు ప్రకటించాను. దీంతో పాటు నా తరుపున మరింత సపోర్టు చేసేందుకు కృషి చేస్తాను. గత ఎన్నికల్లో రాష్ట్రంలోని ఆర్యవైశ్యులందరూ 95 శాతం మంది కూటమి ప్రభుత్వానికి ఓటు వేసి అండగా నిలబడ్డారు. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులో కూడా ఇవ్వని విధంగా మన రాష్ట్రంలో ఆర్యవైశ్యుడినైన నాకు మంత్రి పదవి ఇచ్చి వైశ్యులపై ఎంత గౌరవం ఉందో సీఎం చంద్రబాబు నాయుడు తెలియజేశారు. మనకి గుర్తింపు ఇచ్చిన పార్టీకి ఎప్పుడూ అండగా ఉండాలి అని ఆయన పేర్కొన్నారు.

# పంచాయతి కార్యదర్శిఏవీఎస్ రామరాజు సన్మాన సభ

కిర్లంపూడి(విజయసారథి):కాకినాడ జిల్లాకిర్లంపూడి మండల ప్రజా పరిషత్ కార్యాలయం లోపదవి విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలలో పంచాయతీ కార్యదర్శిగా సుమారు 12 సంవత్సరాలు పనిచేసి చివరగావీరవరం పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తూ పదవి విరమణ పొందిన ఏవీఎస్ రామరాజుకు ఎంపీడీఓ బాయ్ శెట్టిహరికృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ తోట రవితో పాటు వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ ,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంరెడ్డి కాశి బాబు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ సభ్యులు భూపాలపట్నం ప్రసాద్, పలువురు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వలు గ్రామాలలో సుదీర్ఘకాలం పాటు పంచాయతీ కార్యదర్శిగా అంకిత భావంతో పనిచేయడమే కాకుండా,ప్రజా మన్ననలు పొందిన ఘనత రామరాజుకి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ సత్య ప్రసాద్ ,ఏఓ ప్రసాద్ , ఏపిఎం,శరకణం వేదకుమారి, నాయకులు బొజ్జపు శ్రీను, ,సరిసే సంతోష్ ,పట్టు చంటిబాబు,గరగా గోవిందు, నామసాని తాసు,కానూరి కాసులు, గొడేబాల, గొల్లపల్లి సూరిబాబు, మందేటి వీరలక్ష్మి ,గుడాల రాంబాబు,డి ఎస్ ఎన్ రాజు,రాజన్ రాజు, సుదర్శనరావు మండలంలోని పలువురు కార్యదర్శులు మండలంలోని సర్పంచ్ లు ,యంపిటీసీలు, ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.



# మూడు డిజె సెట్లను సీజ్ చేసిన పోలీసులు.




బోధన్(విజయసారథి):నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గ పరిధిలోని రెంజల్ మండలంలో గణేష్ ఉత్సవాలలో ఏర్పాటుచేసిన 3 డీజేలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. బోధన్ పట్టణంలో నాలుగో తేదీ, ఆరవ తేదీ జరగబోయే నిమజ్జనాలలో నిబంధనలకు విరుద్ధంగా సౌండ్ వినిపించినట్టయితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ వెంకటనారాయణ గణేష్ మండపాల నిర్వాహకులు గమనించుకొని పోలీసులకు సహకరించాలని తెలియజేశారు.

# నిమజ్జనం ఊరేగింపులో అత్యధిక శబ్దాలతో డీ.జే.పెట్టవద్దు

## శ్రీ గణేశమహోత్సవ కేంద్ర సమితి విజ్ఞప్తి

కర్నూలు(విజయసారథి):గురువారం జరుగ బోయే గణేశ మహోత్సవ సామూహిక ఊరేగింపు, నిమజ్జనం లలో ప్రధాన బాధ్యత వహించే డీ.జే. యజమానులతో గణేశ మహోత్సవ కేంద్ర సమితి మొట్ట మొదటి సారిగా గణేష్ నిమజ్జన మహోత్సవంలో పాల్గొనే డీజే యజమానులతో బుధవారం మధ్యాహ్నం శ్రీ సిద్ధి బుద్ధి వినాయక సమావేశ మందిరం ,వినాయక ఘాట్ లో సమావేశం నిర్వహించబడింది.సమావేశాన్ని పరిచయం కార్యక్రమంతో మాళిగి భాను ప్రకాష్ ప్రారంభించారు.ఈ సమావేశంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా అంగరంగ వైభవంగా కుల,మతాలకు అతీతంగా కర్నూలు నగరంలో జరిగే ఈ అత్యంత భక్తి ,శ్రద్ధలతో జరిగే ఈ ధార్మిక, సామాజిక ఉత్సవానికి సహకరించాలని, ఎట్టి పరిస్థితులలోనూ నిమజ్జనం ఊరేగింపులో అశ్లీల పాటలు పెట్టరాదని గణేష్ మహోత్సవ కేంద్ర సమితి అందించిన సుమారు 50 డీజే పాటలనే నిమజ్జనం ఊరేగింపులో ఉంచాలని వ సమితి ప్రధాన కార్యదర్శి గోరంట్ల రమణ విజ్ఞప్తి జేశారు. సమితిసంఘటన కార్యదర్శి నాగఫణి శాస్త్రి మాట్లాడుతూ శ్రీ గణేష్ మహోత్సవ కేంద్ర సమితి రెండు నెలలుగా ఈ ఉత్సవ ఏర్పాట్లు నిమజ్జనం వంటి రకరకాల కార్యక్రమాలపై పనిచేస్తుందని మొత్తం కార్యక్రమంలో అత్యంత ముఖ్యమైన నిమజ్జనం ఊరేగింపు విషయంలో జరుగుతున్న విపరీతమైన ఈ ఇబ్బందిని గమనించి మొట్టమొదటిసారి కర్నూలు నగరంలో డీజే నిర్వహించే యజమానులతో సమావేశం అయ్యామన్నారు విగ్రహాల ముందు ఉంచే డిజేలు 40 డేసిబిల్స్ కి మించి శబ్దాన్ని ప్రయోగించరాదని అలాగే ప్రజలు నివసించే చోట, చిన్న చిన్న సందుల్లో అత్యధిక శబ్దాలు పెట్టరాదనీ దీనివల్ల ఆయా ఇళ్లల్లో ఉండే వృద్ధులు చిన్నపిల్లలు అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉన్నదని, విశాలమైన ప్రదేశాల్లో శబ్దాలు పెట్టిన నష్టం లేదని, కావున దయచేసి ఈ నియమాలు పాటించాలని, ఒక వేళ మంటపాల నిర్వాహకులు మిమ్మల్ని అశ్లీల పాటల విషయంలో ఒత్తిడి చేస్తే కేంద్రం సమితికి సమాచారం అందించాలని పోలీసుల సహకారంతో కట్టడి చేస్తామని తెలియజేశారు. దీనికి డీజే నిర్వాహకులు సానుకూలంగా స్పందించారు డీ.జే.అసోషియేషన్ అధ్యక్షులు రఫీ(రఫీక్ సౌండ్స్) మాట్లాడుతూ నగరం లో సుమారు 300 డీజే యూనిట్లు ఉన్నాయనీ, ఐనా కొంత మంది గణేశ ఉత్సవ సమితుల వారు హైదరాబాద్ నుండి ఇతర ఊళ్ళో నుండి అత్యధిక శబ్దాలను సృష్టించే ప్లాస్మా డీజే లను,6 పిన్, 8 పిన్ డీ.జేలను



తెస్తున్నారని దీనివల్ల వృద్దులు,పిల్లలకే కాక యువకులకు కూడా అనేక తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వస్తాయని, నగరంలో ఇన్ని డీజే లు ఉండగా పక్క ఊళ్ళో నుండి ఢీజేలను తెచ్చి తమ ఉపాధికి ఇబ్బంది కలిగిస్తున్నారని వాపోయారు.ఉపాధ్యక్షులు ఆర్ వి సౌండ్స్ యజమాని రవి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ గణేష్ మహోత్సవ కేంద్ర సమితి డీజే యజమానులు అందరినీ పిలిచి సమావేశం చేయడం చాలా ఆనందదాయకమని వారు సూచించిన సూచనలను మా వైపు నుంచి సమర్థిస్తున్నామని తప్పక పాటించే ప్రయత్నం చేస్తామని తెలియజేశారు ఈ సమావేశంలో సంస్థ కార్యదర్శి నరేష్, సభ్యులు ఆర్జె సౌండ్స్ రాజు గౌడ్ ,ఆర్,జె డీజే సౌండ్స్ రాజకుమార్, సతీష్ డీజే సతీష్, మహేష్ డీజే మహేష్, చిన్న డీజే తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు షాపుల్లో విజిలెన్స్ అధికారులు దాడులు



కిర్లంపూడి(విజయ సారథి):కాకినాడ జిల్లాకిర్లంపూడి మండలంలోని కిర్లంపూడి బూరుగుపూడి సోమవారం గెద్దనాపల్లి గ్రామాల్లో వ్యవసాయ అధికారులు మరియు విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ తనికెల్లో భాగంగా గెద్దనపల్లి గ్రామంలో శ్రీ సూర్య ఎంటర్ప్రైజెస్ నందు స్టాకు వ్యత్యాసాలు ఉండటంతో 2,99,225/- రూపాయలు విలువ గల ఎరువులను సీజ్ చేయడంతో పాటు 6ఏ కేసు పెట్టడం జరిగిందని తెలియజేశారు. ఎరువుల డీలర్లు అందరూ కూడా ఎమ్మార్పీధరకు మాత్రమే ఎరువులను విక్రయించాలని, బ్లాక్ మార్కెట్, అనధికారికంగా ఎరువులు ఉంచడం చేసిట్టినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ ఇన్స్పెక్టర్ ఐ. గోపాలకృష్ణ మరియు విజిలెన్స్ తాసిల్దార్ కె.విజయకుమార్ తెలిపారు. వారితోపాటు మండల వ్యవసాయ అధికారి నాగం సుధా మాధురి వ్యవసాయ విస్తరణ అధికారి సురేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు మహేష్, భూపాలపట్నం వీఆర్వో నూకరాజు పాల్గొన్నారు.

# నాలుగు జిల్లాల బి సి సంక్షేమ అధికారులకు సెన్స్ డైజేషన్ కార్యక్రమం

## అధికారులు నిబద్దతో, అంకిత భావంతో పనిచేయాలి

## : బి సి సంక్షేమ శాఖ కార్యదర్శి పి. సత్యనారాయణ పిలుపు

తిరుపతి(విజయసారథి):రాయలసీమకు చెందిన తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు, కడప జిల్లాల్లోని వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ లోని జిల్లా అధికారులు, సహాయ సంక్షేమ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులకు ఒక రోజు “సెన్స్ డైజేషన్ కార్యక్రమం “ తిరుపతి తుడా ఆవరణం కచ్చపి ఆడిటోరియంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆ శాఖ ఎక్సఫిషియో కార్యదర్శి పి సత్యనారాయణ గారు మాట్లాడుతూ సంక్షేమ అధికారులు వసతి గృహ విద్యార్థుల సంక్షేమం కోసం, విద్యాభివృద్ధి కోసం పాటు పడాలని, వసతి గృహ విద్యార్థులను తమ సొంత బిడ్డలుగా భావించి వారి బాగోగులు పట్టించుకోవాలని, సంక్షేమ అధికారులు పనిచేసే చోట నివసించాలని , వసతి గృహాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని సంక్షేమ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి సి సంక్షేమ డైరెక్టర్ ఏ. మల్లికార్జున మాట్లాడుతూ వసతి గృహాలలో ట్యూటర్లను నియమించి మంచి ఫలితాలు సాధించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల, వసతి గృహ నిర్వహణ పట్ల అలక్ష్యం తగదని, విధి నిర్వహణలో అలసత్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వసతి గృహాలలో మెనూ తప్పకుండా అమలు చేయాలని, వసతి గృహ విద్యార్థుల చదువు పట్ల జాగరూకత కలిగి ఉండాలని కోరారు. వసతి గృహాల మరమ్మత్తులకు అవసరమైన నిధులు మంజూరు చేసామని, గతంలో పెండింగ్ బిల్లులు అన్నీ చెల్లించామని, ప్రతి వసతి గృహానికి ఇన్వెర్టర్, వంట పాత్రలు, నీటి శుద్ధ జల యంత్రాలు సరఫరా చేసామని, విద్యార్థులకు క్రీడా పరికరాలు, ఆట వస్తువులు సరఫరా చేస్తామమని, ఈ విద్యా సంవత్సరానికి దుప్పట్లు, కార్పెట్లు సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. సంక్షేమ శాఖ అదనపు డైరెక్టర్ డి చంద్ర శేఖర్ రాజు మాట్లాడుతూ వసతి గృహ విద్యార్థులకు వారం వారం పరీక్షలు నిర్వహించి మూల్యాంకనం చేసి మంచి ఫలితాలు సాధించాలని, జిల్లా, రాష్ట్ర స్థాయిలో మంచి ఫలితాలకు వచ్చేలా పాటు పాడాలని కోరారు.సంక్షేమ అధికారులకు జాగృతం చేయడానికి విచ్చేసిన పద్మావతి మహిళా కళాశాల ప్రిన్సిపాల్ భువనేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులలో విద్యా నైపుణ్యాలు పెంపొందించాలని, అవగాహన మెలుకువలు కల్పించాలని కోరారు. తిరుపతి స్విమ్స్ వైద్య కళాశాల గుండె వైద్య నిపుణులు ప్రొఫెసర్ వనజ మాట్లాడుతూ విద్యార్థులలో మంచి ఆరోగ్యం, యోగా, ధ్యానం, ఆహారపు అలవాట్ల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విమ్స్ డైరెక్టర్ శ్రీమతి రాఘవేంద్ర మీరా




మాట్లాడుతూ విద్యార్థుల హక్కుల పట్ల, చిన్న పిల్లల చట్టాలు, వారిని ఏ విధంగా చూసుకోవాలో, చిన్న పిల్లల పట్ల ప్రేమ ఆప్యాయతలు కలిగి ఉండాలని, వారికి రక్షణగా ఉండే చట్టాలపట్ల అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమం తిరుపతి జిల్లా బి సి సంక్షేమ మరియు సాధికారతా అధికారి యం భరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుపతి, అన్నమయ్య, కడప, చిత్తూరు జిల్లాల వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## సుగాలి ప్రీతి కుటుంబానికి ఎందుకు న్యాయం చేయలేదు

## కూటమి ప్రభుత్వంపై బొత్స విసుర్లు

# యూరియా ఎందుకు దొరకడం లేదో చెప్పండి



కాకినాడ,సెప్టెంబర్3: ఊగిపోయి మాట్లాడావు కదా.. ఇప్పుడు ఏమైంది నీ పౌరుషం పవన్ అని శాసన మండలి ప్రతిపక్షనేత బొత్స సత్యానారాయణ ప్రశ్నించారు. కాకినాడలో బొత్స మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రైతులను పట్టించుకునేవారే లేకుండాపోయారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఒక బస్తా యూరియా కోసం రైతులు నానా అగచాట్లు-పడుతున్నారు. వ్యవసాయం దండగ,లాభంలేదని చంద్రబాబు బుర్రలో ఉంది. చంద్రబాబు అధికారంలో ఉంటే అతివృష్టి లేకపోతే అనావృష్టి. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో యూరియా ఎందుకు దొరుకుంతుంది? కూటమి అధికారంలో ఉన్న ఏపీలో యూరియా ఎందుకు దొరకడం లేదు. 9వ తేదీన రైతు సంఘాలతో కలిసి ఉద్యమిస్తాం. ఆర్డీవో ఆఫీసుల్లో వినతి పత్రాలు ఇస్తాం అని బొత్స అన్నారు. 32మంది బలిదానాలతో విశాఖ ఉక్కు పరిశ్రమ వచ్చింది. విశాఖ ఉక్కుపై ప్రజల్ని చైతన్య పరుస్తాం. విశాఖ ఉక్కుకోసం పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం. విశాఖ ఉక్కు గురించి సీఎం,డిప్యూటీ- సీఎం ఎందుకు మాట్లాడరు. పవన్ కల్యాణ్ ఉగిపోయి మాట్లాడావు కదా.. ఏమైందీ మీ పౌరుషం. ఎన్నికలకు పెద్ద పెద్ద మాటలు మాట్లాడిన వాళ్లు ఇప్పుడు ఏమయ్యారు. విశాఖ ఉక్కుపై ప్రభుత్వ భవిష్యత్తు కార్యచరణ ఏంటీ-? పవన్.. మీరు ఉప్పు కారం తినడం లేదా?. ప్రధాని మోదీతో విశాఖ ఉక్కు గురించి చంద్రబాబు ఏం మాట్లాడారు. 15నెలల్లో కూటమి ప్రభుత్వం రూ.2లక్షల కోట్లు- అప్పు చేసిందని వ్యాఖ్యానించారు. 15 నెలలు గడిచిన సుగాలి ప్రీతి కుటుంబానికి ఎందుకు న్యాయం చేయలేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. డిప్యూటీ సీఎం తెలిసి మాట్లాడుతున్నారా? తెలియక మాట్లాడుతున్నారా? అంటూ బొత్స మండిపడ్డారు. దమ్ములు గురించి మాట్లాడటానికి ఇవి మల్ల యుద్ధాలు కాదని ఆయన ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష హోదా ఇవ్వండి..అసెంబ్లీ లో తేల్చుకుంటామని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 15 నెలల్లో రెండు లక్షలు కోట్లు- అప్పులు తెచ్చారని.. ఈ విషయం వాస్తవం కాకపోతే.. వెంటనే బయట పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్టాన్ని చేతిలో తీసుకుని అక్రమంగా అరెస్ట్ లు చేస్తున్నారని ఆరోపించారు. 2029లో వైసీపీ అధికారంలోకి వస్తుందని.. మళ్లీ జగన్ సీఎం అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీరు ఎప్పటికప్పుడు ఎండగడుతామని బొత్స అన్నారు.

# కాళేశ్వరం అవినీతిపై కావాలనే కాలయాపన

## ఫోన్ ట్యాపింగంంపై ఎందుకు అడగడం లేదు

## మీడియాతో మంత్రి బండి సంజయ్

కరీంనగర్,సెప్టెంబర్3: కాళేశ్వరం అవినీతిపై ఎన్డీఎస్ఏ, విజిలెన్స్ రిపోర్టులు వచ్చాక కూడా కాలయాపన చేశారని, ఇప్పుడు సీబీఐకి అప్పగిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శించారు. మరి ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కవిత భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేస్తే ఏంటని ప్రశ్నించారు. కాళేశ్వరం నుంచి దృష్టి మరల్చేందుకే కవిత అంశం ముందుకు వచ్చిందన్నారు. కాళేశ్వరం, గొర్రెలు, బర్రెల కుంభకోణంపై చర్చ జరగాలని అన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com